ప్రజాశక్తి

శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

గుంటూరుతో సీతారాం ఏచూరికి వీడదీయరాని అనుబంధం

- ఇక్కడే ఏడాది పాటు ప్రాథమిక విద్య
- 50 ఏళ్ల ప్రస్థానంలో జిల్లాకు పలుమార్లు రాక
- హఠాన్మరణంపై జిల్లా వాసుల దిగ్భ్రాంతి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి


సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆకస్మిక మృతి జిల్లా వాసులను దిగ్భ్రాంతికి గురి చేసింది. 50 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉన్న ఉమ్మడి జిల్లాకు అనేకసార్లు వచ్చారు. పలు ఉద్యమాల్లో పాల్గొన్నారు. జిల్లాకు చెందిన అనేక మంది రాజకీయ ప్రముఖులతో ఆయనకు వ్యక్తిగత పరిచయాలున్నాయి. ఆయన ఎప్పుడు గుంటూరు వచ్చినా వారంతా వచ్చి ఏచూరిని కలుస్తుండేవారు. పార్టీలకు అతీతతంగా అందరితో కలివిడిగా సీతారాం ఏచూరి మాట్లాడేవారు. ఆయన తాతయ్య గుంటూరులో జడ్జిగా పనిచేసిన కాలంలో సీతారాం ఏచూరి గుంటూరులో ఏడాది పాటు ఉండి చదువుకున్నారు.

సీతారాం ఏచూరి చివరిసారిగా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మే 10న జిల్లాకు వచ్చారు. ఇండియా బ్లాక్ నుంచి సిపిఐ గుంటూరు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసిన జంగాల అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ కొత్తపేటలోని సిపిఐ కార్యాలయం వద్ద నిర్వహించిన సభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలో ఇండియా బ్లాక్ తరుపున పోటీ చేసిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకర్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అంతకు ముందే ఆయన ఏటా రెండు మూడు సార్లు జిల్లాకు వస్తుండే వారు. వివిధ అంశాలపై జరిగే రాజకీయ సదస్సుల్లో కీలక ఉపన్యాసాలు చేశారు. ఈ సభలకు పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల వారు హాజరయ్యే వారు.

2021 డిసెంబరు 27, 28, 29 తేదీల్లో ▶ 2లో



2014 నవంబర్ 14న గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి



గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన సభలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా ప్రజాశక్తి బుక్‌హౌస్ పుస్తక ప్రదర్శనను పరిశీలిస్తున్న సీతారాం ఏచూరి

మతోన్మాదంపై రాజీ లేని పోరు

పాశంరామారావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి.

గత పదేళ్ల కాలంలో దేశంలో పెరిగిన మతోన్మాద పోకడలను నియంత్రించేందుకు సీతారాం ఏచూరి రాజీలేని పోరాటం చేశారు. భారత లౌకిక విలువల రక్షణకు ఎంతో ప్రాధాన్యమిచ్చారు. ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రమాదాన్ని దేశ ప్రజలకు తెలియజెప్పడంతో ఆయన కృతకృత్యులయ్యారు. బిజెపికి ఓడించాలన్న నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లడంలో ఏచూరి కృషి శ్లాఘనీయం.

పార్టీ నిర్మాణంపై ఎక్కువ శ్రద్ధ

గుంటూరు విజయకుమార్, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి.

మతోన్మాద రాజకీయ శక్తులపై రాజీలేని పోరాటం చేస్తూనే పార్టీ నిర్మాణం కోసం సీతారాం ఏచూరి ఎంతో శ్రద్ధ వహించేవారు. భారతీయ సంస్కృతి, ఇతిహా సాలను ఉదహరిస్తూ చేసిన ఉపన్యాసాలు ఆకట్టుకునేవి. గతంలో గుంటూరులో జరిగిన ఉమ్మడి జిల్లా మహాసభల కూ హాజరయ్యారు. బిజెపి, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా లౌకిక పార్టీలను కూడగట్టడంలో కీలక పాత్ర పోషించారు.

రూ.107.76 కోట్లు ఆర్థిక సాయం అవసరం

జిల్లాలో పర్యటించిన కేంద్ర బృందానికి నివేదించిన కలెక్టర్



ఫొటో ప్రదర్శన తిలకిస్తున్న కేంద్ర బృందం

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో వరద ముంపు వలన వ్యవసాయ, ఉద్యాన, చేనేత ఇతర రంగాలకు, మౌలిక సౌకర్యాలకు జరిగిన నష్టాలు, పునరావసం, రెస్క్యూకు రూ.107.76 కోట్లు ఆర్థిక సాయం అవసరమని ఇంటర్ మినిస్ట్రీరియల్ సెంట్రల్ టీం (ఐఎంసిటి)కు గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ వివరించారు. బృంద సభ్యులు వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ ఎ.ఎల్.వగ్మేర్, ఆర్థిక మంత్రిత్వ ఎక్సిపేండీచర్ శాఖ కన్సల్టెంట్ ఆర్.బి.కాల్, రూరల్ డెవలప్మెంట్ మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ ప్రదీప్‌కుమార్ గురువారం జిల్లాలో గురువారం పర్యటించింది. ఇటీవల భారీ వర్షాలతో, కృష్ణా నది వరద నీటి ప్రవాహం వల్ల ముంపుకు గురైన ప్రాంతాల్లో సభ్యులు పరిశీలించారు. తొలుత కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, చేనేత జౌళి, రహదారులు, ఆర్ అండ్‌బి, జాతీయ రహదారులు, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, పశుసంవర్ధక, నీటిపారుదల, వైద్యారోగ్య శాఖలతో సమావేశమయ్యారు. వరద ముంపు వలన జరిగిన నష్టాలు, రెస్క్యూ, పునరావాస సహాయక చర్యలపై ఫొటో ప్రదర్శనను పరిశీలించారు. నీట మునిగిన పొలాలు, ధ్వంసమైన రహదారులు, రక్షిత నీటి పథకాలు, విద్యుత్ సరఫరా వ్యవస్థ, పశువులకు జరిగిన నష్టం, బాధితులను పునరావాస కేంద్రాలకు తరలింపు, సహాయక చర్యలు తదితర అంశాలను ఛాయా చిత్రాల ప్రదర్శనతో వరద నష్టం తీవ్రతను కేంద్ర అధికారుల బృందానికి జిల్లా వివరించారు.

వరద ముంపుపై పవర్ పాయింట్ ద్వారా కలెక్టర్ వివరించారు. అధిక వర్షపాతం, ఎగువ నుంచి కృష్ణా నదికి భారీ మొత్తంలో వరద నీరు రావడంతో నదీ తీరంలోని లంకగ్రామాలకు నీరు చేరిందన్నారు. భారీ వర్షం, వరద ముంపు వల్ల వ్యవసాయ, ఉద్యాన పంటలు, మత్స్య, చేనేత రంగానికి అధిక మొత్తంలో నష్టం వాటిల్లిందని చెప్పారు. ముంపునకు గురయ్యి పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో గృహాలు, రహదారులు, చిరు వ్యాపారుల వస్తువులు దెబ్బతిన్నాయని తెలిపారు. వరద ముంపులో పంటలు ఆరు రోజుల వరకు పూర్తిగా మునిగిపోయాయని, లంక గ్రామాలతో పాటు, పట్టణాల్లోని ముంపు ప్రాంతాల్లోని నివాసాల్లోకి పది అడుగుల నుంచి ఆరు అడుగుల వరకు నీరు చేరి రెండు నుంచి నాలుగు రోజుల వరకు నిల్వ ఉందన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని వారిని హెలికాప్టర్లు, పడవలు, ట్రాక్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించామని, పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసి వసతి కల్పించామన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించామని, వరద ప్రభావం తగ్గిన తరువాత ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించామని, బాధితులకు ఉచితంగా నిత్యావసర సరుకుల కిట్‌లు పంపిణీ చేశామని వివరించారు.

గతనెల 30,31 తేదీలలో భారీగా వర్షం కురిసిందని, 24 గంటల వ్యవధిలో సుమారు 220.3 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందని చెప్పారు. దీంతోపాటు కృష్ణా నదికి గతంలో ఎప్పుడు లేని విధంగా 11.43 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందన్నారు. 11 మండలాల్లోని 25 గ్రామాలు, 4 పట్టణాల్లోని 38 వార్డులు వరద ముంపుకు గురయ్యాయన్నారు. కృష్ణా నదికి సమీపంలోని తుళ్లూరు, మంగళగిరి, కొల్లిపర మండలాల్లోని గ్రామాలు పూర్తిగా ▶ 2లో



గుంటూరులో సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

సీతారాం ఏచూరి సంతాప సభల్లో నాయకులు - ఘన నివాళులు

ప్రజాశక్తి-గుంటూరు, సత్తెనపల్లి

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, అభ్యుదయ లౌకిక శక్తులకు తీరనిలోటని, ఆయన ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించాలని సిపిఎం గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. ఏచూరి సీతారాం ఏచూరి సంతాప సభలు గుంటూరు బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో, పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని పుతుంబాక భవన్‌లో గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలేసి ఘన నివాళులర్పించారు. గుంటూరు సభలో పాశం రామారావు మాట్లాడుతూ ▶ 2లో



సత్తెనపల్లిలో సంతాప సభలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

ప్రజా పోరాట యోధుణ్ణి కోల్పోయాం

జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

నిరంతరం ప్రజా సమస్యల పై గళం ఎత్తిన వామపక్ష పోరాట యోధున్ని భారతదేశం కోల్పోయిందని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గుర్తింపు పొందిన నేత అంతర్జాతీయ విషయాలపై పట్టువున్న నేత సీతారామ్ ఏచూరి అని కొనియాడారు. పేదల సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన వామపక్ష మేధావి, మత ప్రచారానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకోరాదని పోరాడినాడని సెక్యులర్ భావాల వ్యాప్తికి 50 సంవత్సరాల రాజకీయ జీవితంలో నిరంతరం కషి చేసినారని తెలిపారు. 1990లో ఆంధ్రప్రదేశ్‌లో జన విజ్ఞాన వేదిక ఏర్పాటులోను, అక్షరాస్యత ఉద్యమంలోను మధ్య వ్యతిరేక ఉద్యమంలోనూ సీతారాం ఏచూరి అనేక సూచనలు సలహాలు ఇచ్చినారని గుర్తు చేసుకున్నారు.

పేదల పక్షాన నిలబడ్డ నేత : శ్రీధర్ శర్మ

సీతారాం ఏచూరి మృతికి బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సిరివరపు శ్రీధర్ శర్మ ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను పార్లమెంటు సాక్షిగా ఎండగట్టారని, దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళ, సమస్యలపై ప్రభుత్వాలకు పరిష్కార మార్గాలు చెప్పేవారని పేర్కొన్నారు. ఆయన మృతి భారతదేశానికి, రాజకీయాలకు తీరనిలోట పేర్కొన్నారు.

నిమజ్జన ఊరేగింపు రాళ్ల దాడిపై కేసు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని బొమ్మరాజుపల్లిలో వినాయక విగ్రహ నిమజ్జనం సందర్భంగా జరిగిన రాళ్ల దాడిపై కేసు నమోదైంది. టిడిపికి చెందినవారు ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం నిమజ్జనం ఊరేగింపు జరుగుతుండగా వైసిపికి చెందిన యర్రం శెట్టి శ్రీనివాసరావు ఇంటి వద్దకు రాగానే యర్రంశెట్టి శ్రీనివాసరావుతో పాటు యర్రంశెట్టి ధనలక్ష్మి, వీర్ల లింగారావు, వీర్ల కోటేశ్వరరావు, పోర్ల నాగరాజు, యర్రంశెట్టి ఆంజనేయులు, కొరివి అంకారావు, మరికొంతమంది కలిసి దూషణలకు దిగుతూ రాళ్ళు, సీసాలు కర్రలతో దాడి చేశారనే ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. దాడిలో ఎర్రంశెట్టి అశోక్, పొనపాల వెంకట నరసయ్య, చీద శ్రీనివాసరావు, ఆరదల శారద, నాశిన ముక్కంటి, గ్రంధి రమేష్, నిమ్మల పద్మకు గాయాలు కాగా యర్రంశెట్టి అశోక్ ఫిర్యాదు మేరకు ఏడుగురితో పాటు మరికొంతమందిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.ఉమామహేశ్వరావు తెలిపారు.



ఉండవల్లి పంచాయతీ కార్యాలయానికి వితరణ

ప్రజాశక్తి - తాడేపల్లి

మారుతి ఫౌండేషన్, లింగంశెట్టి అసోసియేట్స్ అండ్ కన్సల్‌టెన్సీ సహకారంలో ఉండవల్లి పంచాయతీకి రూ.80 వేల పరికరాలను గురువారం అందజేశారు. చెత్తను తరలించడానికి రెండు రిక్షా బండ్లు, 10 పారలు, 10 దంతులు, 10 బస్తాల బ్లీచింగ్ అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్, లింగంశెట్టి అసోసియేట్స్ అండ్ కన్సల్‌టెన్సీ అధినేత లింగంశెట్టి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణకు పంచాయతీలో పరికరాల కొరత ఉందని తమ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. తాజా పరికరాలతో ఇరుకు సందుల్లో కూడా చెత్తను తీసుకురావడానికి రిక్షా బండ్లు ఉపయోగపడతాయని చెప్పారు. కార్యక్రమంలో డి.జ్యోతిబసు, వి.నరేంద్ర, ఎల్.నరేష్, మౌనిక, రమాదేవి, సోమారావు, శ్రీనివాసరావు, వి.శంకర్, ఎస్.లీలాకృష్ణ, భార్గవ్, కోటి, వెంకటరావు పాల్గొన్నారు.

గుంటూరుతో సీతారాం ఏచూరికి వీడదీయరాని అనుబంధం

(మొదటి పేజీ తరువాయి)



గత ఎన్నికల సదర్భంగా మంగళగిరి నియోజకవర్గంలో ప్రచార సభలో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి

తాడేపల్లిలో జరిగిన సిపిఎం రాష్ట్ర మహాసభల్లో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. 2018 అక్టోబరులో గుంటూరు విజ్ఞాన మందిరంలో అక్టోబరు మహావిప్లవం శతవార్షికోత్సవ సభ సందర్భంగా నిర్వహించిన 'పెట్టుబడిగ్రంథం ప్రాధాన్యత' అంశంపై జరిగిన సదస్సులో కీలకోపన్యాసం చేశారు. కమ్యూనిస్టు యోధులు పుచ్చలపల్లి సుందరయ్య, ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన మాకినేని బసవపున్నయ్య, లావు బాలగంగాధరరావు, మోటూరు హనుమంతరావు, కొరటాల సత్యనారాయణ వంటి నేతలు తనకు ఎంతో స్ఫూర్తి నిచ్చారని తరచూ చెబుతుండేవారు. తాను చదువుకునే రోజుల్లో ఒక ఏడాది పాటు గుంటూరులో ఉన్నానని, అప్పట్లోనే వీరంతా తనకు స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచారని ఆయన అక్టోబరు మహావిప్లవ సభలో గుర్తు చేసుకున్నారు. ఎస్ఎఫ్ఐలో దీర్ఘకాలంగా జాతీయ నాయకుడిగా పనిచేసిన నేపథ్యంలో పార్టీ జిల్లా కార్యదర్శులుగా చేసిన సింహాద్రి శివారెడ్డి, డి.రమాదేవి నేతృత్వంలో పలు ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రస్తుత సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన పలు రాజకీయ చర్చాగోష్టుల్లో సీతారాం ఏచూరి పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యుడుగా ఉన్న కాలంలో ఆయన కేంద్ర ఉపరితల రవాణాశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. ఈ కాలంలో ప్రత్తిపాడు మండలం తుమ్మపాలెం వద్ద ఉన్న అమర వీరుల స్థూపం (అమర్ నగర్) తొలగింపునకు జాతీయ రహదారుల శాఖ పూనుకోగా ఆయన కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిలుపుదల చేయించారు.

సివిల్ సర్వీసెస్ ప్రాథమిక అంశాలపై పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

ఐఎఎస్, ఐపిఎస్‌పై పాఠశాల స్థాయి నుండే అవగాహన కల్పించడానికి ప్రత్యేకమైన స్కిల్స్ అవసరమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. మండల కేంద్రమైన పెదనందిపాడులోని కాలేజీలో సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు అధ్యక్షతన డిగ్రీ విద్యార్థులతో గురువారం సమావేశం నిర్వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ డిగ్రీ పరీక్షల అనంతరం విద్యార్థులకు ఉద్యోగాల రావాలంటే ఏదో ఒక పోటీ పరీక్షల్లో పాల్గొనాల్సిందేనని, అందుకు విద్యార్థులు ఇప్పటి నుండే వివిధ రంగాల్లో శిక్షణ పొందటం మంచిదని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా దినపత్రికలు చదివితే జనరల్ నాలెడ్జి పెరుగుతుందని, పరీక్షలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందనిమ అన్నారు. అనంతరం లక్ష్మణరావు రచించిన ఐఎఎస్ సివిల్ సర్వీసెస్ ప్రాథమిక అంశాలు పుస్తకాన్ని నాట్స్ డైరెక్టర్ మాదాల రాజేంద్ర చౌదరి ఆవిష్కరించి మాట్లాడారు. మనదేశంలో బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అమెరికాలోని నాట్స్ సంస్థ ద్వారా ఎన్నో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. అందులో భాగంగా నాట్స్ మాజీ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి (బాపు) సహకారంతో ఎమ్మెల్సీ లక్ష్మణరావు రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానని చెప్పారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. అనంతరం లక్ష్మణరావు, రాజేంద్ర



చౌదరిని సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వీరరాఘవయ్య, ఎన్‌సిసి అధికారి డాక్టర్ పాతూరు శ్రీనివాస్, మాజీ ఎంపిపి ఎం.నగరాజ కుమారి, పారిశ్రామికవేత్తలు దాసరి శేషగిరిరావు, ముద్దన రాఘవయ్య, సిపిఎం మండల కార్యదర్శి డి.రమేష్‌బాబు, ఎన్.సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.107.76 కోట్లు ఆర్థిక సాయం అవసరం

(మొదటి పేజీ తరువాయి)

నీరు చేరటంతో పాటు, పంటలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. వరదల వలన ఏడుగురు చనిపోయారని, ముంపు ప్రాంతాల నుంచి 3091 మందిని రెస్క్యూ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించామని, 43 పునరావ కేంద్రాలను రెండు నుంచి ఆరు రోజుల వరకు నిర్వహించామని వివరించారు. ప్రతిరోజూ 7365 మందికి ఆహారం అందించామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 11863 కుటుంబాలకు నష్టం జరిగిందని, పూర్తిగా 21 పక్కా ఇళ్లు, 13 కచ్చా ఇళ్లకు, పాక్షికంగా 77 పక్కా, 453 కచ్చా, 287 పూరి గుడిసెలకు, 115 పశువుల పాకలకు నష్టం జరిగిందన్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం జిల్లాలో వరద ముంపు వలన వ్యవసాయ పంటలు 29882 హెక్టార్లలో వరి (హెక్టారు : 2.5 ఎకరాలు), 2430 హెక్టార్లలో పత్తి, 688.6 హెక్టార్లలో మినుము, ఇతర పంటలు మొత్తం కలిపి 33210.6 హెక్టార్లలోని పంటలు నీట మునగటంతో 49961 మంది రైతులకు నష్టం జరిగిందన్నారు. వరద నీటిలో నాలుగు నుంచి ఎనిమిది రోజులు పత్తి నీటమునగటం వలన పంటలకు పూర్తి నష్టం జరిగిందని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారన్నారు.

ఉద్యాన శాఖకు సంబంధించి అరటి, కురగాయలు, పసుపు, మిరప, బొప్పాయి, కంద తదితర పంటలు 4058.86 హెక్టార్లు నీట మునిగాయని, 6030 మంది రైతులకు నష్టం జరిగిందన్నారు. పాలిచ్చే పశువులతో పాటు, మేకలు, గొర్రెలు, కోళ్ల చనిపోవటం వలన రూ.1.42 కోట్లు నష్టం జరిగిందన్నారు. చేపల వలలు పాడైపోయి రూ.9.50 లక్షల వరకు నష్టం జరిగిందన్నారు. మంగళగిరిలో వరద నీటిలో గుంట మగ్గాలు మునిగిపోవటం వలన మగ్గాలు పూర్తిగా పాడైపోవటంతో పాటు మెటీరియల్‌కు నష్టం జరిగిందన్నారు. యార్న్, మగ్గాలు, ఇతర మెటీరియల్‌కు సంబంధించి రూ.59.37 లక్షల నష్టం జరిగిందన్నారు.

గుంటూరు ఛానల్‌తో పాటు ఉన్న ఇతర మైనర్, కెడబ్ల్యుడీ కెనాల్స్ డ్రెయిన్స్‌లో సామర్థ్యానికి మించి వరద నీరు ప్రవహించటం వల్ల 237 ప్రాంతాల్లో గండ్లు పడటంతోపాటు, షెట్టర్లు మరమ్మతులకు గురయ్యాయని, తాత్కాలిక మరమ్మతులకు రూ.12.72 కోట్లు, శాశ్వత మరమ్మతులకు రూ.42.165 కోట్లు ఆర్థిక సహాయం అవసరమని చెప్పారు. 303.559 కిలోమీటర్ల రహదార్లు పాడైపోయాయని, దీనికి రూ.16.11 కోట్లు అవసరమని చెప్పారు. జాతీయ రహదారి ఖాజా టోల్ ప్లాజా వద్ద భారీగా నీరు చేసి గతనెల 31 సాయంత్రం నుంచి ఈనెల 1 ఉదయం వరకు రాకపోకలకు ఇబ్బంది కలిగిందన్నారు. 1671 కిలో మీటర్ల గ్రామీణ రహదార్లు దెబ్బతిన్నాయన్నారు. రక్షితనీటి పథకాలకు, శాశ్వత రెస్టోరేషన్ కొరకు రూ.47.60 కోట్లు అవసరం అవుతుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో రహదారులు, నీటి సరఫరా, డ్రెయిన్లకు గుంటూరు నగరపాలక సంస్థకు రూ.2.24 కోట్లు, ఎంటీఎంసీకి రూ.11.36 కోట్లు నష్టం జరిగిందన్నారు.

విద్యుత్ స్తంభాలు, వైర్లు, ఇతర పరికరాలకు రూ.1.22 లక్షల నష్టం జరిగిందన్నారు. రెస్క్యూ, పునరావాసం కోసం రూ.3.54 కోట్లు అవసరం వుందన్నారు. ఇళ్ళు, ఇంటిలో సామన్లు, జీవనోపాధులకు జరిగిన నష్టాలకు, రూ.7.21 కోట్లు, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య, చేనేత పరిశ్రమలకు జరిగిన నష్టాలకు రూ.65.67 కోట్లు, మౌలిక సౌకర్యాలు రహదారులు, ఇరిగేషన్, తాగునీటి పథకాలు, విద్యుత్, పురపాలక శాఖ రూ.31.34 కోట్లు తక్షణ సహాయం అవసరమని కేంద్ర బృందానికి కలెక్టర్ వివరించారు. నష్టాల ఎన్యూమరేషన్ ప్రతిపాదనలకు సంబంధించి కేంద్ర బందం సభ్యులు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జేసీ ఎ.భార్గవతేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, డిఆర్ఓ పి.రోజా, వివిద శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యసభ సభ్యునిగా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి మతోన్మాద శక్తులను దాని ప్రమాదాన్ని ఎండగట్టడంలో సీతారాం ఏచూరి ఎనలేని కృషి చేశారన్నారు. విద్యార్థి నాయకునిగా, ఎస్ఎఫ్ఐ జాతీయ కార్యదర్శిగా దీర్ఘకాలం కృషి చేశారని, ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షునిగా దేశవ్యాప్త విద్యార్థి సమస్యలపైన నూతన విద్యావిధానం కావాలని, ప్రత్యామ్నాయ విద్యావిధానం వుండాలని ప్రభుత్వానికి అనేక సూచనలు చేశారని చెప్పారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ బిజెపి ప్రమాదానికి వ్యతిరేకంగా, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా దేశ వ్యాపితంగా 'ఇండియా' వేదిక నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, ఆయన మరణం దేశ లౌకిక అభ్యుదయ శక్తులకు తీరని లోటన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ దేశం గొప్ప వామపక్ష యోధుడిని కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ నాయకులు కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రక్షణకు లౌకిక విలువల పరిరక్షణకు దళిత, గిరిజన సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని, నేటి తరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.నళినీకాంత్ మాట్లాడుతూ సీతారం ఏచూరి పార్టీలోకి యువకులు, మహిళలు, దళితులు, గిరిజనులను నాయకత్వ స్థానాల్లోకి తీసుకరావడానికి ఎనలేని కృషి చేశారన్నారు.

సత్తెనపల్లి సభలో గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్మిక వర్గ రాజ్య స్థాపనకై అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి సీతారాం ఏచూరి అన్నారు. విద్యార్థి దశ నుండి మార్క్సిజం పట్ల ఆకర్షితులై సమసమాజ నిర్మాణం కోసం పాటుపడ్డారన్నారు. పార్లమెంటులో కార్మిక వర్గం ప్రతినిధిగా మాట్లాడేవారని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడుతూ సీతారాం ఏచూరి మతోన్మాద శక్తులు దాడులకు ఎదురొడ్డి నిలబడ్డారన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య తీర్చిదిద్దిన నాయకుడు ఏచూరి అని చెప్పారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో, పార్టీని విస్తరించడంలో సీతారాం ఏచూరి ఎనలేని కృషి చేశారని అన్నారు. బిజెపిని పూర్తిస్థాయిలో నిలువరించేందుకు సిపిఎం శ్రేణులు క్షేత్రస్థాయి నుండి మహాసభలు జరుపుకుంటున్న తరుణంలో ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ మాట్లాడుతూ యుపిఎ-1 హయాంలో ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, వంటి ప్రజానుకుల చట్టాలను తీసుకురావడంలో సీతారాం ఏచూరి పాత్ర చాలా కీలకమైందని అన్నారు. ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య మాట్లాడుతూ దేశం ఒక ముద్దుబిడ్డను కోల్పోయిందని చెప్పారు.

గుంటూరు సభలో రిటైర్డ్ ప్రొఫెసర్ వేణుగోపాలరావు, పార్థసారధి, ఎల్ఎస్.భారవి, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ, ఎమ్.ఎ.చిష్టి, అజయ్‌కుమార్, బి.శ్రీనివాసరావు, కళ్యాణి, బి.లక్ష్మణరావు, ఎమ్.డి.అక్బర్ పాల్గొన్నారు. సత్తెనపల్లి సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల అధ్యక్షత వహించగా నాయకులు ఎ.వీరబ్రహ్మాం, కె.శివదుర్గారావు, జి.ఉమశ్రీ, ఎం.జ్యోతి, డి.పుల్లారావు, పి ప్రభాకర్, పి.సూర్యప్రకాశరావు, జి.రజిని, జె.రాజ్‌కుమార్, డి.నాగేశ్వరరావు, డి.అమూల్య, కె.నాగేశ్వరరావు, ఎం.హరిపోతురాజు, ఎ.వెంకటనారాయణ పాల్గొన్నారు.

పాత కక్షలు-కత్తులతో దాడులు

ఇద్దరికి తీవ్ర గాయాలు



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలోని వడ్డవల్లిలో యువకులు ఇద్దరిపై కత్తులతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈ ఘటనలో వడ్డవల్లికి చెందిన కరేటి వెంకటేష్ రాచుమంటి పవన్ కళ్యాణ్‌లు తీవ్రంగా గాయపడ్డారు. పాత కక్షల నేపథ్యంలో మున్సిపల్ స్లీపర్స్ కాలనీకి చెందిన శేఖర్, అచ్యుత, గోపిలు మరో నలుగురితో కలిసి కత్తులతో దాడి చేశారు. దీనికి ఆగ్రహించిన బాధిత యువకులకు చెందిన సామాజిక వర్గం వారు దాడి చేసిన యువకుల ఇళ్ళపై దాడి చేసే ప్రయత్నం చేశారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో పోలీసులకు బాధిత యువకుల బంధువులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో పోలీసుల జీపుపై రాళ్ళు రువ్వారు. కత్తి పోట్లకు గురైన యువకులను సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. దాడిచేసిన యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ కాలనీ వద్ద పోలీస్ ఫికేట్ ఏర్పాటు చేశారు. పట్టణ సిఐ బి.బ్రహ్మయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నలుగురిపై బైండోవర్

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని పాలువాయి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ సిహెచ్ నాగార్జున తెలిపారు ఈ మేరకు తహశీల్దారు జి.కరుణకుమార్ ఎదుట హాజరు పరిచామన్నారు.



వాగులో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - అమరావతి

వాగులో గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని నరుగుళ్ళపాడు గ్రామస్తులు గుర్తించారు. వివరాల మేరకు.. మండల పరిధిలోని నరుకుళ్ళపాడు చెరువు వాగులో గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని ఆ గ్రామస్తులు గుర్తించారు. ఇది హత్యా, ఆత్మహత్యా అని అర్ధం కావడం లేదని అమరావతి పోలీసులకు సమాచారమిచ్చారు. సిఐ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నరుకుళ్ళపాడు చెరువు వాగులో ఉన్న మృతదేహాన్ని వెలికి తీశారు. అనుమానాస్పద కేసుగా నమోదు చేసి అమరావతి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ప్రశాంతంగా వినాయక నిమజ్జనాలు

ప్రజాశక్తి- మాచర్ల

వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను పోలీసుల పర్యవేక్షణలో ప్రశాంతంగా నిమజ్జనం చేశారు. గురువారం మాచర్ల పట్టణం, చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో వినాయక విగ్రహాలు నిమజ్జనాలకు తరలివెళ్ళాయి. ప్రతి వినాయక విగ్రహం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎటువంటి గొడవలకు ఆస్కారం లేకుండా ఊరేగింపులు నిర్వహించారు. మాచర్ల మండలం జమ్మలమడక రహదారి, తాళ్ళపల్లి గ్రామాల వద్ద నాగార్జునసాగర్ కుడి కాలువలో ఎక్కువగా విగ్రహాలు నిమజ్జనాలు చేశారు. ఆయా ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాలకు తావులేకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.



బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ధీకొండ ఆంజనేయులు S/o సుందరరావు, వయస్సు : 52 సం॥లు, పిడుగురాళ్ళ టౌన్ & మండలం, పల్నాడుజిల్లా అను అతను శ్రీయుత గురజాల సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు భాగ పంపిణీ కొరకు ధీకొండ సుబ్బమ్మ మరియు సత్యవతి ధీకొండలపై దావా నెంబరు.ప 25/2021 గా దాఖలు చేసియున్నారు. ఈ కేసు ప్రస్తుతం పెండింగ్‌లో వున్నది.

ధీకొండ ఆంజనేయులు తెలియపరుచునది ఏమనగా : ఈ క్రింద ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్తులను బయట వ్యక్తులు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నం జరుగుతున్నదని తెలియవచ్చినది. కనుక క్రింద ఉదహరించిన షెడ్యూలు ఆస్తులకు సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరిపిననూ వారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడును. మరియు అటువంటి లావాదేవీలు చట్టపరంగా చెల్లదగినవి కావు.

షెడ్యూల్

ఐటమ్ నెం1 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ పట్టణ సర్వేనెం. 176లో య.0-50 సెంట్ల మెట్ట భూమికి హద్దులు
తూర్పు : గల్లా మోషె భూమి దక్షిణం : ధీకొండ శౌరయ్య భూమి
పడమర : ధీకొండ సత్యవతి భూమి ఉత్తరం : రావిపాటి అనువాయమ్మ

ఐటమ్ నెం 2 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ పట్టణ సర్వేనెం.23/1లో య.4-31సెంట్ల మెట్ట భూమికి హద్దులు.
తూర్పు : ధీకొండ మస్తాన్ భూమి దక్షిణం : డొంక
పడమర : కాలువ ఉత్తరం : ఏలూరి వెంకట కోటేశ్వరరావు భూమి

ఐటమ్ నెం 3 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ పట్టణ సర్వేనెం. 24-2ఎ లో య0-96సెంట్ల మెట్టభూమికి హద్దులు
తూర్పు : బజారు దక్షిణం : డొంక
పడమర : కాలువ ఉత్తరం : వేంపాటి పుల్లారావు

ఐటమ్ నెం 4 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ పట్టణ సర్వేనెం. 24-ఎ1 లో య.0-77 సెంట్ల మెట్ట భూమికి హద్దులు తూర్పు : ధీకొండ వర ప్రసాదరావు, దక్షిణం : డొంక, పడమర : గుదె సుబ్బాయమ్మ, ఉత్తరం : కాలువ

ఐటమ్ నెం 5 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ పట్టణ సర్వేనెం.27లో య. 1-00ల మెట్ట భూమికి హద్దులు : తూర్పు : మజ్జిగ నరసింహారావు, దక్షిణం : మామిడిశెట్టి పెద్ద వెంకటేశ్వర్లు, పడమర : శ్రీ సీతారామస్వామి గుడి, ఉత్తరం : యేలూరి వెంకట కోటేశ్వరరావు

ఐటమ్ నెం 6 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ పట్టణ సర్వేనెం. 32/1లోని య 1-30 సెంట్ల మెట్ట భూమికి హద్దులు : తూర్పు : పాశం రాతమ్మ దక్షిణం : ఉప్పుటూరి బాపమ్మ, పడమర : వేంపాటి పుల్లారావు, ఉత్తరం : పుంత

ఐటమ్ నెం 7 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ పట్టణ సర్వేనెం. 363/1లో య. 0-63 సెంట్ల మెట్ట భూమికి హద్దులు : తూర్పు : డొంక, దక్షిణం : మందా సుగుణమ్మ, పడమర : మందా హనుమంతరావు, ఉత్తరం : వాగు

ఐటమ్ నెం 8 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ పట్టణ సర్వేనెం. 46లో య. 0-94 సెంట్లు మెట్ట భూమికి హద్దులు
తూర్పు : ధీకొండ మస్తాన్ దక్షిణం : పుంత,
పడమర : ధీకొండ శౌరయ్య, ఉత్తరం : డొంక

ఐటమ్ నెం 9 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ పట్టణ సర్వేనెం. 59లో య. 2-00 ఎకరాల మెట్ట భూమికి హద్దులు :
తూర్పు : యక్కల వెంకట్రావమ్మ, దక్షిణం : డొంక,
పడమర : వడ్డవల్లి వెంకటేశ్వర్లు, ఉత్తరం : ధీకొండ మస్తాన్.

ఐటమ్ నెం 10 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ పట్టణ సర్వేనెం. 60 లోని య. 0-23 సెంట్ల మెట్ట భూమికి హద్దులు. తూర్పు : ధీకొండ సుందరరావు, దక్షిణం : కాలువ, పడమర : గుదె సుబ్బాయమ్మ, ఉత్తరం : డొంక.

ఐటమ్ నెం 11 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ పట్టణ సర్వేనెం.7ఎలో య. 0-24 సెంట్ల మెట్ట భూమికి హద్దులు.
తూర్పు : కాలువ, దక్షిణం : దాసరి కోటేశ్వరరావు, పడమర : రోడ్డు,
ఉత్తరం : సుబ్బమ్మ భూమి.

ఐటమ్ నెం 12 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ పట్టణ సర్వేనెం. 8-ఎ/2ఎలో య. 1-66 సెంట్ల మెట్ట భూమికి హద్దులు : తూర్పు : వేంపాటి అన్నపూర్ణమ్మ, దక్షిణం : పోతవరపు కోటేశ్వరరావు, పడమర : శానం వెంకటేశ్వర్లు, ఉత్తరం : వేంపాటి అనురాధ.

పిడుగురాళ్ళ
తేది : 13-9-2024

కె.ఏడుకొండలు, ఎన్.ప్రశాంత్ నాయక్
అడ్వకేట్స్, పిడుగురాళ్ళ.

IN THE COURT OF HON'BLE XI ADDL.CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
M.V.O.P.No. 2606 OF 2023

Between:
Smt. G. Koteswari and others ...Petitioners
AND
Mr. Nenavath Baloji and others ...Respondents

To:
1. Mr. Nenavath Baloji S/o Bhanya, Aged about: 40 years, Occ: Driver, R/o. Nanavathi Thanda, Dhamati Cherla (M), Palnadu district, A.P.
2. Shaik Jani Basha S/o Mohd Iliya, Aged about: Major, occ: Business, R/o. Pondugula, Dachapally, Palnadu district, A.P.

NOTICE

Please take notice that the Petitioner filed above case against Respondents and claiming compensation of Rs.20,00,000/-. The above case stands posted to 9-10-2024 for your appearance. So, you are hereby directed to appear in the above case on 9-10-2024 at about 10.30 a.m. either in person or through an Advocate, failing which you will be set exparte.

(BY ORDER OF THE COURT)

P. RAMESH
ADVOCATE
H.No.3-4-244/1, Flat No. 302,
III Floor, Himasai Kailash apts, Adj. Lane to Venkataramana Theatre, Kacheguda Station Road, Kachiguda, Hyderabad-27 T.S.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు
IP 34/2024

Between:-
Ragi Koteswara Rao ..Petitioner
And
Nadendla Chinna Mallaiah And 25 Others.
1) Nadendla Chinna Mallaiah,
2) Yeluka Venkateswarlu@Peddodu,
3) Yeluka Bikshalu,
4) Gopu Ramarao,
5) Gopu Rosaiah,
6) Linga Narayana,
7) Satyavathi,
8) Divyakolu Koteswara Rao,
9) Vadlamudi Ravi,
10) Bapatu Chenna Reddy,
11) Veeravalli Pedda Kotaiah,
12) Mahankali Srinu,
14) Padagantla Brahmam,
13) Vasipalli Anjamma,
15) Daggupati Vimala
16) Vemuluri Manikyam,
17) Kurella Koteswaramma,
18) Dasu Mani,
19) Indla Koteswara Rao,
20) Basuvoju Koti Ratnam,
21) Yeluka Mallaiah,
22) Kuraboyina Lakshman
23) Kattamuri Manikanta,
24) Sutharam Rama Linga Chan,
25) Ganugapanta Ramananima,
26) Sk.Shabbir Basha, ..Respondents

పై నెంబర్ ఐపి లో పిటిషనర్ రెస్పాండెంట్ల నుండి వ్యవసాయం కొరకు బాకీలు చేసి నష్టపోయి బాకీలు తీర్చలేని పరిస్థితుల్లో ఉండి తనను ఇన్సాల్వెంట్‌గా నిర్ధారించమని పై నెంబర్ ఐపి దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం పిటిషనర్ పైన చూపిన రెస్పాండెంట్లు కాకుండా ఇంకనూ ఎవరికైనా ఇతరులకు బాకీ ఉన్న యెడల వారికి నోటీసు నిమిత్తం ది. 18-09-2024 వాయిదా వేసి ఉన్నారు. సదరు పిటిషన్ పై ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 గం.ని లకు శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

శ్రీ కోర్ట్ వారి ఉత్తరాల ప్రకారం

వాయిదా ది.18-09-2024

ఇట్లు.
దమ్ము సంజీవ్ ,
న్యాయవాది, నరసరావుపేట.
సెల్ నెం : 9966701151

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో....
I.A. No. 93/2024 IN A.S. 230/2024

గజవల్లి ఆదినారాయణ ..... పిటీషనర్/అప్పిలెంట్
V/S
అర్వపల్లి రామకృష్ణమూర్తి ... ప్రతివాది

To: అర్వపల్లి రామకృష్ణమూర్తి S/o వెంకటేశ్వర్లు, నివాసము డోర్ నెం. 2-10-13/3ఎ, బరంపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా -522601.

పై నెంబరు అప్పీలు దావా మరియు అమలు దరఖాస్తును నిలుపుదల చేయుటకై (స్టే పిటీషన్) మీ మీద దాఖలు చేయగా సదరు ఐ.ఎ.నెం. 93/2024 గా నిల్వలో యుండియున్నది. సదరు అప్పీలు నెం. 230/2024 మరియు స్టే పిటీషన్లో లో శ్రీ కోర్టు వారు మీకు పలుమార్లు సమన్లు పంపగా, మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోనందున, శ్రీకోర్టువారు మీకు ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తమై ఉత్తర్వులు జారీ చేసినందున ది. 25-09-2024 న ఉదయం 10:30 ని.లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారాగాని హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపు కోవలసినది. లేనియెడల, మీ పరోక్షమందు, చట్ట ప్రకారము తీర్మానము చేయబడు నని ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం.
వాయిదాతేది : 25-09-2024

శ్రీ కె.సీతారామాంజనేయులు,
శ్రీ బి. గోపిరాజు,
అప్పిలెంట్ తరుపు అడ్వకేట్స్, నరసరావుపేట.
సెల్ నెం : 9390511530

COURT NOTICE
IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE, TENALI.
I.P. 70/2022

Between :
Nagidi Padma .... Petitioner
And
Naga Malleswari and others ... Respondents

To,
R6) Tullimilli Satyavathi w/o Sankara Rao R/o Chinaravuru, Tenali Town.
R12) Avula Srinivasa Rao S/o Balaji, R/o Chinaravuru, Tenali.
R13) Shaik Nagurbi W/o Nagur R/o China ravuru, Tenali
R14) Gurram Swamy R/o B.C. Colony, Tenali.
R15) Veerala Gopal, B.C. Colony, Tenali.
R16) Mradapu Jayalakshmi R/o Chinaravuru, Tenali
R17) Adurthi Vidyuth Vijay C/o Bindu, Tenali.
R18) Devarapalli Pooja R/o Chinaravuru, Tenali.
R19) A.Anjaneyulu, R/o Chinaravuru, Tenali.

పై నెంబరు లో R6, R12 to R18, R19 లకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారాను, పోస్టు ద్వారాను నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్న కారణంగా పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై ది. 17-9-2024నకు వాయిదా వేసియున్నారు. శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం పై వారి కోర్టులో ది. 17-9-2024న ఉదయం 10-30 గం.లకు హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన గలరు. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ తీర్మానించ బడును.
వాయిదాతేది : 17-9-2024

ఇట్లు
షేక్ ఫిరోజ్‌బాష,
పేట ప్రత్యూష,
పిటీషనర్ తరఫు అడ్వకేట్స్,
తెనాలి.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) నరసరావుపేట వారి కోర్టులో ...
E.P No: 10/2023 in O.S No: 343/ 2017

బిట్వీన్:
రావణ నాగేశ్వరరావు ... డి.హెచ్.ఆర్/ వాది
మరియు
కాకుమాను రాంబాబు ... జె.డి.ఆర్/ ప్రతివాది

To,
జె.డి.ఆర్:- కాకుమాను రాంబాబు S/o వెంకట కృష్ణారావు, D.No.:27-254,లాయర్ వీధి, కొత్తపేట, వినుకొండ పట్టణం & మండలం, పల్నాడు జిల్లా.

సదరు పై నెం.E.Pని డి.హెచ్.ఆర్, జె.డి.ఆర్ షెడ్యూల్ దాఖల అస్థిని వేలం నిమిత్తం దాఖలు చేయగా సదరు కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఆర్డర్ 21 రూల్ 66 ప్రకారం నోటీసులను జె.డి.ఆర్ కు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పేపర్ ప్రకటన నోటీసు నిమిత్తం ది. 4-10-2024 న శ్రీ పైకోర్టు వారి ఎదుట ఉదయం 10:30 ని.లకు మీరు స్వయంగా కానీ మీ ప్లీడరు గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదాతేది: 4-10-2024

శ్రీ కోర్టు వారి అనుమతితో
చంద్ర రాజేశ్వరరావు,
దేసు పవన్ కుమార్,
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాదులు,
నరసరావుపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) నరసరావుపేట వారి కోర్టులో ...
E.P No: 5/2024 in O.S No: 23/ 2011

బిట్వీన్:
బైరా హనుమంతరావు ... డి.హెచ్.ఆర్-వాది
ఎదిరి
కాలగడ్డ చిన థామస్ ... జె.డి.ఆర్/ ప్రతివాది

To,
జె.డి.ఆర్:- కాలగడ్డ చిన థామస్ S/o డేవిడ్, రిటైర్ వెటినరీ కాంపౌండర్, సుందర రెడ్డి హాస్పిటల్ వెనుక వైపు, మారుతి నగర్, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.

సదరు పై నెం.E.P ని డి.హెచ్.ఆర్, జె.డి.ఆర్ యొక్క రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని సెండ్ ఫర్ నిమిత్తం దాఖలు చేయగా సదరు కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఆర్డర్ 21 రూల్ 22 నోటీసును జె.డి.ఆర్ కు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు పంపినను తీసుకొనక కాల యాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పేపర్ ప్రకటన నోటీసు నిమిత్తం ది. 4-10-2024 న శ్రీ పైకోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥ లకు మీరు స్వయంగా కానీ మీ ప్లీడరు గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదాతేది: 4-10-2024

శ్రీ కోర్టు వారి అనుమతితో
దేసు పవన్ కుమార్,
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట.

బహిరంగ ప్రకటన

గుంటూరు సీటి, వసంతరాయపురం, 3వ లైను, డోర్ నెం. 7-16-272/32 రు కాపురస్తులు లేటు పువ్వాడ వెంకటేశ్వర్లు గారి కుమారుడు పువ్వాడ శివరామకృష్ణ గారి వద్ద నుండి సంజాయిషి పొంది యావన్మదికి తెలియజేయునది ఏమనగా

మా క్లయింట్ అయిన పువ్వాడ శివరామకృష్ణ గారు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన గుంటూరు సిటి, వల్లూరువారితోట ఏరియా బాపతు, మునిసిపల్ పాత వార్డు నెం.3, కొత్త వార్డు నెం. 5, బ్లాకు నెం.12, టౌన్ సర్వే నెం. 715/2 రు గా గల చ.గ. 303 - 1/9 లు స్థలము నందలి ఆర్.సి.సి. డాబా మేడ యిల్లును పరిమి అనంతలక్ష్మీ గారి వద్ద నుంచి ది.26-12-2022వ తేదిన కొనుగోలు చేసి గుంటూరు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయం నుందు ద.నెం. 16132/2022 గా రిజిస్ట్రారు పొంది యున్నారు. మాక్లయింట్ అయిన పువ్వాడ శివరామకృష్ణ గారు ది. 10-09-2024వ తేదీన రిజిస్ట్రేషన్ నిమిత్తం గుంటూరు రిజిస్ట్రారు కార్యాలయంకు వెళ్ళి పై తెలిపిన దస్తావేజు యొక్క ఒరిజినల్ లింకు దస్తావేజు అయిన ద.నెం. 478/1954 దస్తావేజును జిరాక్స్ కాపీ తీయించుకుని రిజిష్టారు ఆఫీసులోనికి వెళ్ళి చూసుకొనగా పైన తెలిపిన ద.నెం. 16132/ 2022 దస్తావేజు యొక్క ఒరిజినల్ లింకు దస్తావేజు అయిన ద.నెం.478/1954 దస్తావేజు కనిపించడంలేదు. కావున ఎవరికైననూ పైన తెలిపిన దస్తావేజులు దొరికిన యెడల సదరు దస్తావేజులను ఈ కింద తెలిపిన అడ్రసుకు సమాచారం అందించగలరని కొరుతున్నాము.

యడ్లపల్లి కోటేశ్వరరావు
అడ్వకేట్, గుంటూరు.
ఫోన్ నెంబరు 9397107449



డిజె సౌండ్స్‌తో గుండెలు గుబేల్

నిబంధనలు మీరుతున్నా పట్టించుకోని పోలీసులు

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

మాచర్ల పట్టణంలో నిర్వహించే వినాయక విగ్రహాల నిమజ్జన ఊరేగింపుల్లో పెడుతున్న డీజే సౌండ్స్‌తో ప్రజల గుండెలదురుతున్నాయి. చిన్నపిల్లలు, గుండెజబ్బులున్న పేషెంట్లు, అధిక శబ్దాలను భరించలేని, తలనొప్పి ఉన్నవారు డీజే సౌండ్‌కు బెంబేలెత్తుతున్నారు. వైద్యశాలలు, దేవాలయాలు, విద్యాసంస్థలున్న చోట లౌడ్ స్పీకర్లు పెట్టకూడదని నిబంధనలున్నా వాటిని పాటించకుండా గోలతో హోరు పుట్టిస్తున్నారు. డీజే సౌండ్స్ ఒక పరిమితి మేరకే ఉండాలని నిబంధనలున్నా పోలీసులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.


ట్రోఫీతో కేంద్రీయ విద్యాలయం క్రీడాకారుణులు

వాలీబాల్‌లో విజేతలుగా కేంద్రీయ విద్యాలయం బాలికలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

హర్యానా రాష్ట్రం గురగావ్ రీజియన్ అంబాలలో జరిగిన 53వ జాతీయ వాలీబాల్ సమ్మిట్‌లో 25వ రీజీయన్‌లలో సత్తెనపల్లి కేంద్రీయ విద్యాలయ బాలికలు ప్రథమ స్థానంలో నిలిచారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులైన కె.త్రిపుర నాగతేజశ్వని, ఆర్.స్వీటి బాయ్, ఎస్.శ్రీలక్ష్మీ, బి.సరోజీనీని కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ జగదీష్ కుమార్ గుప్తా గురువారం అభినందించారు. పిఇటి బి.కిరణ్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కె.త్రిపుర నాగతేజశ్వని, ఎస్.శ్రీలక్ష్మీ స్కూల్ గెమ్స్ ఆఫ్ ఇండియాకు ఎంపికవడం అభినందనీయమన్నారు.

వరద బాధితులకు రాఘవేంద్ర ట్రస్ట్ చేయూత

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విజయవాడ వరద బాధితుల కోసం నరసరావుపేటకు చెందిన రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, దుస్తులు, ఇతర సామాగ్రితో వాహనం విజయవాడకు వెళ్లింది. వాహనాన్ని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కుమారుడు డాక్టర్ ఆదిత్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు తన తండ్రి శ్రమిస్తున్నారని ఒక డివిజన్‌ను ప్రత్యేకంగా దత్తత తీసుకొని ఇంటింటికీ వెళ్లి బాధితులకు భరోసాను ఇచ్చారని చెప్పారు. నిత్యావసర సరుకులు, బియ్యం డాల్ మిల్లర్స్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా పెద్ద ఎత్తున విజయవాడ బాధితులకు అందించాన్నారు. ట్రస్ట్ ఇలాంటి సేవాల కార్యక్రమాలను కొనసాగించాలన్నారు.







సీతారాం ఏచూరికి అరుణాంజలి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని ఆ పార్టీ నాయకులు అన్నారు. గురువారం స్థానిక కన్నెగంటి హనుమంతు భవనంలో సీతారం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. చిత్రపటానికి సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమాలు, పోరాటాలు నిర్మించారని, ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలపై అనాటి భారత ప్రధాని ఇందిరాగాంధీకి వివరించారని చెప్పారు. పలుమార్లు అరెస్టులు, నిర్బంధాలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యుడిగా, ప్రజావాణిని పార్లమెంటులో సమర్థవంతంగా వినిపించారని అన్నారు. విదేశాలతో సంబంధాలు నెరిపారని, ఐక్య కార్యాచరణ నిర్వహించడంలో చొరవ చూపారని చెప్పారు. మరణానంతరం తన శరీరం కూడా సమాజానికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఆయన పార్థీవ దేహాన్ని ఎయిమ్స్‌కు అప్పజెప్పిన ఆదర్శనీయుడని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో నాయకులు టి.పెద్దిరాజు, టి.శ్రీనివాసరావు, షేక్ బాబు, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలో సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు. జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ నేతగా, రైతు, కార్మిక, ఉద్యోగ, దళిత, గిరిజన, మైనార్టీల సమస్యలపై పార్లమెంట్లో మాట్లాడిన గొప్ప పార్లమెంటేరియన్ అని కొనియాడారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మార్క్సిస్టు మేధావి, ఆర్థిక వేత్త అని చెప్పారు. ఆయన లేని లోటు దేశంతోపాటు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికీ తీరని లోటన్నారు. సభలో ఎన్.వెంకటేశ్వరరాజు, మొహిద్దీన్‌వలి, షేక్ నాగుల్‌మీరా, టి.కృష్ణ, ఎస్‌కె రఫీ, డి.ప్రసాదు, ఎం.చిన్న ఉన్నారు.

నిరంతరం చిరునవ్వుతో మెలుగుతూ ప్రజా సమస్యల పరిష్కార వైపు తీసుకెళ్లేందుకు, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన వ్యక్తి సీతారాం ఏచూరి అని సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు బైరాపట్న రామకృష్ణ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ విధానాలు పట్ల నిరంతరం అధ్యయనంతో, దేశ సౌభాగ్యం కోసం పరితపించే ఆర్థికవేత్త, వామపక్ష సేనాని మృతి ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల

సీతారాం ఏచూరి మరణం భారత రాజకీయాలకే తీరని లోటని సిపిఎం మాచర్ల శాఖ పేర్కొంది. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు బి.మహేష్, వై.సురేష్, వెంకటరత్నం, బి.శ్రీను, బి.మహేష్, వి.వెంకట్రావు ఒక ప్రకటన జారీ చేశారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో అడుగుపెట్టిన సీతారాం ఏచూరి దాదాపు 50 ఏళ్లుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవరించారని పేర్కొన్నారు. 10 భాషలు అనర్గళంగా మాట్లాడే ఏచూరి ప్రజా సమస్యల గొంతుకుగా వ్యవహరించారని, నేటి తరానికి ఆయన స్ఫూర్తి అని కొనియాడారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మానవతావాది, మార్క్సిస్టు మేధావి, గ్రేట్ పార్లమెంటేరియన్, ఆర్థిక వేత్త, సిద్ధాంతవేత్త అయిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి పూడ్చలేని లోటని ఎఐటియుసి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ సంతాపం తెలిపారు.

ఎమ్మెల్యేల సంతాపం



దేశ రాజకీయాలకు తీరని లోటు : కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరనిలోటని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సంతాపం ప్రకటించారు. రాజకీయాల్లో అత్యంత గౌరవప్రదమైన నాయకుడు ఏచూరి అని, రాజకీయాలకు అతీతంగా గుర్తింపు తెచ్చుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఏచూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వామపక్షాలు పెద్దదిక్కుని కోల్పోయాయి : జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

కమ్యూనిస్టు దిగ్గజం, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణంతో భారత వామపక్షాలు పెద్దదిక్కుని కోల్పోయాయని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సంతాపం తెలిపారు. జాతీయ రాజకీయాలకు కూడా ఈ వెలితి తీరనిదన్నారు. విద్యార్థి రాజకీయాలతో మొదలుపెట్టి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆయన చేసిన పోరాటాలు, అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఆయన లాంటి వ్యక్తి రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటారని, రాజకీయాల్లో ఓనమాలు దిద్దిన పార్టీలోనే తుదిశ్వాస వరకు కొనసాగిన సీతారాం ఏచూరిఎంతోమందికి ఆదర్శనాయమని అన్నారు.

సమస్యలను విస్మరిస్తే మెరుపు సమ్మె

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తమ సమస్యలను పరిష్కరించకుంటే మెరుపు సమ్మెకు దిగుతామని మున్సిపల్ కార్మికులు హెచ్చరించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట గురువారం కార్మికులు నిరసన చేపట్టారు. అనంతరం మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు టి.మల్లయ్య, యోహాను మాట్లాడుతూ పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పేందుకు మున్సిపల్ కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. అయితే తమ జీవితాల్లో ఆనందం లేకుండా పోయిందని ఆవేదన వెలిబుచ్చారు. ప్రస్తుతం విధుల్లో ఉన్న మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు స్వీకరించాక 9 మందికి పైగా కార్మికులు మృతి చెందారని, వారి కుటుంబాలకు ఎటువంటి ఉద్యోగాలు కానీ, ఇతర సదుపా యాలు గాని కల్పించలేదని అన్నారు. ప్రభుత్వ పరంగా రావలసిన కొబ్బరి నూనె, చెప్పులు, బట్టలను మూడేళ్లుగా ఇవ్వడం లేదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలకు ముందు చేపట్టిన సమ్మె కాలానికి ఇస్తామన్న రూ.6 వేల వేతనం, ఇతర బెనిఫిట్‌లు కింద రూ.3200 రావాల్సి వాటినీ పెండింగ్‌లో పెట్టారని విమర్శించారు. ఎన్నికలకు ముందు సమ్మె శిబిరాలకు వచ్చి మద్దతిచ్చిన టిడిపి నేతలు అధికారంలోకి రాగానే తమ సమస్యలు పరిశీలిస్తామని హామీనిచ్చారని గుర్తు చేశారు. అధికారం చేపట్టి 4 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పరిష్కరించలేదన్నారు. ఎన్నో ఏళ్ల నుండి కాంటాక్ట్ విధానంలో పని చేస్తున్న తమను పర్మినెంట్ చేసి పని భద్రత కల్పిస్తారని ఆశించామని, తమ ఆశాలపై ఆప్కాస్ నీరు చల్లిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి తమ గోడును పట్టించుకోవాలని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు ఎ.నరసింహారావు, బి.శ్రీను, కె.రోశయ్య, డి.లుదియమ్మ పాల్గొన్నారు.

నరసరావుపేటలో మున్సిపల్ కార్మికుల నిరసన - మేనేజర్‌కు వినతి


మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వరద బాధితులను ఆదుకోవాలి

కేంద్ర బృందానికి సిపిఎం, రైతు, ప్రజాసంఘాల నాయకుల వినతి

ప్రజాశక్తి-గుంటూరు

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జిల్లాలో లక్ష ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని వెంటనే రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందాన్ని సిపియం నాయకులు పెదకాకానిలో గుంటూరు ఛానల్ వద్ద కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ జిల్లాలో వరి, ప్రత్తి, మిర్చి, కంద, అరటి, పసుపు, నిమ్మ, తమలపాకులు, కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. ఉద్యాన పంటలకు కౌలుతో సహ ఇప్పటికే రూ.2 లక్షలు, వరికి రూ.70వేలు ఖర్చు చేశారన్నారు. పంటలన్నీ నీట మునిగి సర్వం కోల్పోయి, రైతులు దిక్కుతోచని స్థితిలో వున్నారన్నారు. వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.1 లక్ష, వరికి రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.10వేలు నష్టపరిహారం ఇస్తామని ప్రకటించడం సరికాదన్నారు. కేంద్ర బందం పంట నష్టాన్ని అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించి రాష్ట్రానికి రూ.10వేల కోట్లు వరద సహాయాన్ని ఇప్పించాలని కోరారు. గుంటూరు ఛానల్, కొండవీటి వాగు, నల్లమడవాగుకు అనేక చోట్ల గండ్లు పడ్డాయని, చెరువులు తెగిపోయాయని యుద్ధప్రాతిపదికన గండ్లు పూర్చాలని కోరారు. పంట కాల్వల నిర్వహణ సక్రమంగా లేదని, కాల్వల్లో పేరుకుపోయిన తూటుకాడ, గుర్రపుడెక్క తీసే నాధుడే లేరని, చిన్న వర్షం వచ్చినా నీరంతా పోలాలపై ప్రవహిస్తుందన్నారు. వెంటనే కాల్వల నిర్వహణకు సిబ్బందిని, నిధులను సమకూర్చాలని కోరారు. అలాగే తాడేపల్లి, మంగళగిరి, గుంటూరు, పెదకాకాని ప్రాంతాలలో షుమారు 10వేల నివాస గహాలలోకి నీరు చేరిందని, 15 రోజుల నుండి పేదలకు ఉపాధి లేదన్నారు. పూర్తిగా నష్టపోయిన ఇళ్ళకు రూ.1లక్ష, పాక్షికంగా నష్టపోయిన వారికి ఇంటికి రూ.10వేలు, 50కె.జిల బియ్యం నిత్యావసర సరుకులు వెంటనే పంపిణీ చేయాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు రూ.20వేలు పెట్టుబడి సాయం చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రత్యామ్నాయ పంటలకు విత్తనాలు, ఎరువులు, అందుబాటులో వుంచాలని, రూ.2లక్షల వరకు పంట ఋణాలు మాఫీ చేయాలని కోరారు. కేంద్ర బందాన్ని కలిసిన వారిలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, జిల్లా నాయకులు జొన్నా శివశంకర్, యన్.శివాజి, బైరగాని శ్రీనివాసరావు, కె.అజయ్‌కుమార్, కె.సత్యనారాయణ, వెంకటరెడ్డి, అప్పిరెడ్డి ఉన్నారు.



కేంద్ర బృందానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చేనేత కార్మికులకు ఆర్థిక సహాయం అందజేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరిలో కేంద్ర బృందానికి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మగ్గాల గుంటల్లో నీరు చేరిన చేనేత కార్మికులకు, పనులు కోల్పోయారని వారికి ఆర్థిక సహాయం అందజేయాలని సిపిఎం నాయకులు జెవి రాఘవులు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, నాయకులు కె వెంకటేశ్వరరావు, గోలి దుర్గాప్రసాద్ తదితరులు వినతిపత్రం అందజేశారు. పనికి తగిన వేతనాలు లేకపోవడం వలన చేనేత కార్మికులు అప్పులు పాలై ఆకలి చావులు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని విన్నవించారు. చేనేత కార్మికులందరికీ ఆర్థిక సహాయం రూ.పదివేలు అందించాలని కోరారు. అదేవిధంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం, వరద ముంపు నివారణకు చర్యలు తీసుకోవాలని కేంద్ర బృందానికి వినతిపత్రం అందజేసింది. ఇటీవల కురిసిన వర్షాల వలన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన మంగళగిరి పట్టణంలోని పల్లప్రాంతాలు మునిగిపోయాయని వివరించారు. కొత్తపేటలో కొండ చరియలు విరిగిపడి మతి చెందిన మహిళ కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, వరద మంపు గురైన ప్రతి కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేయాలని, నిత్యవసర సరుకులు ఇవ్వాలని కోరారు. దెబ్బతిన్న ఇళ్ల మరమ్మతులకు 2 లక్షల రూపాయలు, పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. పనులు కోల్పోయిన చేనేత, భావన నిర్మాణరంగ కార్మికులకు బ్యాంకుల ద్వారా లక్ష రూపాయలు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా జనసేన, టిడిపి, బిజెపి నాయకులు వినతి పత్రాలు అందజేశారు.



కేంద్ర బృందానికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఇలా వచ్చారు... అలా వెళ్లారు..

తాడేపల్లిలో కేంద్ర బృందం పర్యటన

సమస్యలపై సిపిఎం, ఐద్వా వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి :వరద నష్టాన్ని అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందం పర్యటన ఇలా వచ్చారు... అలా వెళ్లారు లాగా ఉంది. ఇద్దరు ముగ్గురు బాధితులను వివరాలు అడిగి తెలుసుకుని వెళ్లిపోయారు. బాధితుల నుంచి వినతులు స్వీకరించడానికి ఏర్పాటు చేసిన సభ దగ్గరకు రాకుండానే వెనుదిరిగారు. కనీసం కలెక్టరు అయినా అక్కడకు వస్తారని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ తరపున బూరుగ వెంకటేశ్వర్లు, వై.బర్నబస్ అధికారులకు అర్జీ అందజేశారు. వరద ముంపు ప్రాంత బాధితులకు ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. తాడేపల్లి పట్టణంలోని మహానాడు, ఎమ్మెల రామయ్య కాలనీ, డ్రైవర్స్ కాలనీ, ఇస్లాంపేట, పోతురాజుస్వామి గుడి, బోటుయార్డు వద్ద గల పుష్కర కాలనీ బాధితులు ఇళ్లల్లోకి వరద నీరు వచ్చి సర్వస్వం కోల్పోయారని తెలిపారు. అధికారులు ఎన్యూమరేషన్ పూర్తి చేసి నష్టపోయిన ముంపు బాధితులకు అందరికీ రూ.25 వేల నగదు, నిత్యావసర సరుకులు, వంట పాత్రలు అందజేయాలని కోరారు. దెబ్బతిన్న ఇళ్లకు మరమ్మతులు చేసుకునేందుకు ఆర్థిక సాయం అందజేయడంతో పాటు ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించి విద్యుత్ బిల్లులు రద్దు చేయాలని అధికారులకు విన్నవించారు. కృష్ణానది పరివాహక ప్రాంతమైన మహానాడు వైపు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐద్వా ఆధ్వర్యంలో ఎస్.గిరిజ, ఉషారాణి తదితరులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. డ్వాక్రా మహిళల రుణాలను వరద ప్రాంతాల్లో రీషెడ్యూల్ చేయాలని కోరారు. పొదుపు డబ్బులను అంతర్గత రుణాలకు వినియోగించుకునే విధంగా బ్యాంకర్లను ఆదేశించాలని కోరారు. సున్నా వడ్డీలను తక్షణమే గ్రూపు సభ్యులకు అందించాలని విన్నవించారు. కొంత మంది బ్యాంకర్లు మంజూరు చేసిన రుణాలను మొత్తం విడుదల చేయకుండా తమ దగ్గర హోల్డ్‌లో పెడుతున్నారని చెప్పారు. వాటిని తక్షణమే లబ్దిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర బృందం పర్యటనలో ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్ సభ్యులు డాక్టర్ ఎఎల్ వగ్నేయర్, ప్రదీప్‌కుమార్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవతేజ, తెనాలి సబ్‌కలెక్టర్ సంజనాథ్‌సింహ, గుంటూరు ఆర్‌డిఒ శ్రీకర్, వివిధ శాఖల అధికారులు మహబూబ్ బాష, నున్న వెంకటేశ్వర్లు, రవీందర్, వనజ, గాలి దేవుడు, ఉమామహేశ్వరరావు, శ్రీనివాసమూర్తి, బ్రహ్మయ్య, సురేష్, శ్రీదేవి, ఉమాదేవి, శ్యామ్‌సుందర్, ఎంటిఎంసి కమిషనర్ అలీం బాష, ఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ విజయకుమార్, జిల్లా ప్రణాళిక అధికారి శేషశ్రీ పాల్గొన్నారు.





సిపిఎం వినతి

తెనాలిలో కేంద్ర బృందం పర్యటన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంటనష్టంపై అంచనా వేసేందుకు గురువారం ఢిల్లీ నుంచి ప్రత్యేక కేంద్ర బృందం తెనాలి మండలం హాఫ్ పేటలో పర్యటించింది. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సిద్ధం చేసిన జిల్లా అధికార యంత్రాంగంతో పంట నష్టంపై ప్రాథమిక నివేదికలు రూపొందించి కేంద్ర బృందానికి సమర్పించారు. కొలకలూరు-3 హాఫ్ పేట పరిధిలో సాగుచేస్తున్న పంటల వివరాలు, ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న పంటలు, అలాగే ఉద్యాన పంటల వివరాలను జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు, తెనాలి మండల వ్యవసాయ అధికారి ఎన్ ఉషారాణి ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి ప్రేమ సాగర్, పాల్గొన్నారు.

రైతు, కౌలు రైతుల్ని ఆదుకోండి

ప్రజాశక్తి-గుంటూరు

కుంభ వర్షాలతో కోలుకోలేని దెబ్బతిన్న పరిణామాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని రైతు, కౌలు రైతు సంఘం నాయకులు కేంద్ర బృందాన్ని కోరారు. గురువారం జిల్లాలో పర్యటించిన కేంద్ర బృందాన్ని రైతు, కౌలు రైతు సంఘం నాయకులు కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శులు కంచుమాటి అజయ్‌కుమార్, బైరగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 1.50 లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నదని చెప్పారు. పాడి రైతులు దివాళా తీశారన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవటం వల్ల కాల్వలు పొంగి పొలాలు మునిగాయన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులను పూర్తి స్థాయిలో ఆదుకోవాలని, రుణాలు మాఫీ చేయాలని, పంట నష్టం పరిహారం ఇవ్వాలని కోరారు. వరి, పత్తికి రూ.40వేలు, ఇతర వాణిజ్య పంటలకు రూ.70వేలు ఇవ్వాలని కోరారు. ప్రధానంగా ఎన్యుమరేషన్‌లో కౌల్దారులు అందర్నీ భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తించి పరిహారం ఇవ్వాలని కోరారు.



కేంద్ర బృందానికి వినతిపత్రం ఇస్తున్న రైతు, కౌలు రైతు సంఘం నాయకులు


రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు

ప్రజాశక్తి-గుంటూరు



టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న కమిషనర్

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వర్షాల వలన దెబ్బతిన్న రోడ్లకు యుద్ధప్రాతి పదికన ప్యాచ్ వర్క్‌లు, రెండ్రో జుల్లో పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం నగర కమిషనర్ ఇంజినీరింగ్ అధికా రులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా రోడ్ల ప్యాచ్ వర్కులపై వివరాలు అడిగి, తగు ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల వలన ప్రజల రాకపోకలకు అసౌకర్యం కల్గుతుందని, కనుక ప్రజల సౌకర్యార్ధం ప్రధాన, అంతర్గత రోడ్లకు ఆదివారంలోపు ప్యాచ్ వర్క్‌లు పూర్తి చేయాలన్నారు. బిటి రోడ్లు, సిసి రోడ్లను పూర్తి స్థాయిలో ప్యాచ్ వర్క్‌లు చేప ట్టాలని, మట్టి రోడ్లను ప్రాధాన్యతగా మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఏఈల వారీగా దెబ్బతిన్న రోడ్ల ప్యాచ్ వర్క్‌లను సమగ్రంగా చేపట్టేలా డిఈఈలు, ఈఈలు పర్యవేక్షణ చేస్తూ, ప్రతి రోజు పురోగతిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. నగరంలోని పార్కుల్లో వాకింగ్ ట్రాక్ ల ప్రస్తుత స్థితిపై నివేదిక ఇవ్వాలన్నారు.



ముఖ్యమంత్రికి చెక్కు అందజేస్తున్న మణిపాల్ సిబ్బంది

సిఎం సహాయ నిధికి మణిపాల్ విరాళం

ప్రజాశక్తి-తాడేపల్లి

వరద బాధితులకు అండగా స్థానిక మణిపాల్ ఆసుపత్రి నుండి సిఎం సహాయనిధికి గురువారం రూ.25 లక్షలు సిఎం చంద్ర బాబునాయుడును కలిసి అందజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ, తాడేపల్లి ప్రజలు వరద విపత్తును ఎదుర్కొని ఇబ్బందులు పడుతున్నారని మణిపాల్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి తెలిపారు. వందలాది ఇళ్లు నీటిలో మునిగిపోయి ప్రజలు మంచినీరు, ఆహారం కోసం ఇబ్బంది పడిన పరిస్థితిని తాము చూశామని చెప్పారు. సిఎం పిలుపుమేరకు తమ వంతు సాయంగా ఈ సహాయం అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు మణిపాల్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఉండవల్లిలో జిల్లా అధికారుల పర్యటన

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇటీవల వచ్చిన వరదల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించేందుకు, నష్టం అంచనా తెలుసుకునేందుకు జిల్లా అధికారులు గురువారం ఉండవల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా రాజధాని రైతు సంఘం కార్యదర్శి కె.ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ వరదల వల్ల నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం పూర్తిగా ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ ప్రాంతంలో అరటి, కంద, సెంటు గులాబి, లిల్లీ, పసుపు తదితర వాణిజ్య పంటలు వేసిన రైతులు వరదలకు తీవ్రంగా నష్టపోయారని అధికారులకు వివరించారు. రైతులు, కౌలురైతుల అకౌంట్లోనే పరిహారం పడే విధంగా చూడాలన్నారు. అధికారులు మాట్లాడుతూ శుక్రవారం సిఎంతో సమావేశం ఉందని, అయిన వెంటనే రైతులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు. ఈ బృందంలో ఆర్‌డిఒ శ్రీకర్, ఆర్టికల్చరల్ డీడీ రవీంద్ర, ఉండవల్లి రైతుభరోసా ఇన్‌ఛార్జి సంగీత పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రణాళికతో 'స్వచ్ఛతా హి సేవా' అమలు చేయండి: కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వందరోజుల పాటు నిర్వహించే 'స్వచ్ఛతా హి సేవా-2024' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జిల్లా కలెక్టర్లు తమ వంతు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు నరసరావుపేట కలెక్టరేట్ నుండి వీక్షించారు. ఈ సందర్భంగా నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం 100 రోజుల పాటు నిర్ధేశిత రోజు వారి కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటితో మాట్లాడారు. నేటి (13తేదీ)నుండి స్వచ్ఛతా హి సేవా-2024 కార్యక్రమం మొదలు అవుతుందని, 17వ తేదీ వరకు జిల్లాలో స్వచ్ఛతా హి సేవా-2024 విజయవంతానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ పి.అరుణ్ బాబు

స్వచ్ఛతా హి సేవా-2024 ముఖ్యంగా 3 ప్రధాన అంశాలపై ఉంటుందని, అది స్వచ్ఛతాకి బాగిదారి, సంపూర్ణ స్వచ్ఛతా, ట్రాన్స్ ఫార్మేషన్ ఆఫ్ సిటియు, సఫాయి మిత్ర సురక్ష షివిర్స్‌గా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. డిఆర్‌డిఏ, డ్వామా, మెప్మా, అధికారులు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక నగరవనాన్ని ఏర్పాటు చేయాలని తద్వారా స్వచ్ఛతపై అవగాహన కల్పించాలన్నారు. వనమహోత్సవాన్ని యథావిధిగా కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖాధికారి రామచంద్రరావు, సిపిఓ శ్రీనివసరావు, డిఆర్‌డిఏ పిడి. బాలూ నాయక్, డిపి.ఓ భాస్కర రెడ్డి, ఐసిడిఎస్ పిడి ఉమారాణి, సాంఘీక సంక్షేమ అధికారి ఓబుల్ నాయుడు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగంపై శిక్షణ



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన సహాయకులకు ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌లో పంటకోత ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎఎస్‌ఒ శివబాబు మాట్లాడుతూ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని వరి, పత్తి, మిరప పంటలలో యూనిట్‌ల వారీగా పంటకోత ప్రయోగాలు ఏ విధంగా నిర్వహించాలో వివరించారు. పంటకొత్త ప్రయోగాలు యాప్‌లో ఏ విధంగా నమోదు చేయాలో తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులకు పంటలలో కేటాయించిన రాండమ్ నెంబర్ల వారీగా పంట పొలాలను గుర్తించి పంటకోత ప్రయోగాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రైతుసేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానంలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలోని 22వార్డు నాగన్నకుంటలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ముందుగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 5వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి యెలినేడి రామస్వామి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాల్లాల నరసయ్య, నారాయణ, వీరాంజనేయులు పాల్గొన్నారు.

జగన్‌పై చర్యలు తీసుకోండి: టిడిపి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడిచేసిన వారికి పరోక్షంగా ఆశ్రయం కల్పిస్తున్న వైసిపి అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు గురువారం డిమాండ్ చేశారు. సత్తెనపల్లి టిడిపి ప్రజా వేదికలో వారు మాట్లాడుతూ టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి అంశాన్ని ప్రజాస్వామ్య రాజకీయాల్లో చిన్న అంశంగా చూపటం అతని నేరపూరిత చర్యను తెలియజేస్తుందన్నారు. జగన్ లాంటి నెరచరిత్ర కలిగినవారు ప్రతి అంశాన్ని తమకు అనుకూలంగా మార్చి చెబుతారన్నారు. బుడమేరు ముప్పు అనర్థాన్ని తన అజ్ఞానంతో ఎత్తివేసారనటం, కృష్ణ నదిలోని పడవలు (బోట్లు) అంశంలో జరిగిన చెడును సమర్ధించటం వంటి చర్యలు జగన్ నేరపూరితబుద్ధి బహిర్గతం అవుతోందన్నారు. పైవిషయాల్లో జగన్ పాత్రపై సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా అధికార ప్రతినిధులు పూజల వెంకట కోటయ్య, కంబాల వెంకటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు బాపయ్య చౌదరి పాల్గొన్నారు.

వరద బాధితులకు నగదు సహాయం

ప్రజాశక్తి - రెంటచింతల

విజయవాడ వరద బాధితుల సహాయార్ధం రెంటచింతలకు చెందిన రైతు తుమ్మ జోజిరెడ్డి రూ.50వేలు చెక్కును ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలెక్టరేట్‌ని సిఎం కార్యాలయంగా చేసుకుని ప్రజలకు సేవలందించిన మానవతామూర్తి చంద్రబాబుని కొనియాడారు. బాధితులకు సహాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లం ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

సకాలంలో విద్యుత్ బకాయిలు వసూలు చేయండి


మాట్లాడుతున్న నరసరావుపేట డివిజన్ విద్యుత్ అధికారి ఎస్.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

విద్యుత్ బకాయిలు సక్రమంగా వసూలు చేయాలని నరసరావుపేట డివిజన్ విద్యుత్ అధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రం రొంపిచర్ల విద్యుత్ శాఖ కార్యాలయంలో గురువారం నరసరావుపేట రూరల్ సబ్-డివిజన్ పరిధిలోని రొంపిచర్ల, నకరికల్లు, శావల్యాపురం, ఈపూరు మండలాల పరిధి విద్యుత్ శాఖ సిబ్బందితో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నూరు శాతం విద్యుత్ రెవెన్యూ వసూలు చేయాలని, గ్రామాలలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ఇవ్వాలన్నారు. నూతన సర్వీసుల కోసం ధరఖాస్తు చేసుకున్న వినియోగదారులకు వెంటనే సర్వీసులు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం విద్యుత్ బకాయిలు వసూలు, సమస్యలపై సమీక్షించారు. కార్యక్రమంలో నరసరావుపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.రామిరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వెంకటేశ్వరరెడ్డి, ఆయా మండలాల ఎఇలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇరుపార్టీల మధ్య ఘర్షణ - పోలీసు పహారాలో బొమ్మరాజుపల్లి

ప్రజాశక్తి - ఈపూరు

మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ భవనాలపై శిలాఫలకాల ధ్వంసంతో పాటు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బొమ్మను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో వినాయక నిమజ్జనంలో టిడిపి, వైసిపి వర్గీయులు పరస్పరం రాళ్ళు, సీసాలు రువ్వుకొని గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. అయితే బుధవారం రాత్రి ఇద్దరు సిఐల పర్యవేక్షణలో నిమజ్జన కార్యక్రమం జరుగుతుండగా గ్రామంలోని జనసేన సిమెంట్ బల్లాను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి సమీపంలోని నీటి కుంట వద్ద పడేశారు. ఈ సమాచారంతో వినుకొండ రూరల్ సీఐ ఎం ప్రభాకర్ రావు గ్రామాన్ని గురువారం సందర్శించి శిలాఫలకాలు, సిమెంటు బల్ల ధ్వంసం చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఇరువర్గాలతో మాట్లాడారు. గొడవలకు పాల్పడటం ద్వారా కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని, ఆర్థికంగా నష్టపోతారని గొడవలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గ్రామంలో పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ ఎం.ఉమామహేశ్వరరావు తెలిపారు.


పహారా కాస్తున్న పోలీసులు

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ పంపిణీ



ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు రూ.1.30 లక్షల మెరిట్ స్కాలర్ షిప్ పంపిణీ చేశారు. గురువారం పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్ షిప్ పంపిణీ చేయడం జరిగింది. ఆ పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో 6 నుండి 10వ తరగతి వరకు జరిగిన పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి క్రింద రూ.15 వేలు, ద్వితీయ బహుమతి కింద రూ 12 వేలు, అదే విధంగా 6వ తరగతి నుండి 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.2.5 వేలు, రూ.2 వేలు చొప్పున పంపిణీ చేశారు. అదే విధంగా మండలంలో 5 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు రూ.12 వేలు విలువైన బహుమతులు అందజేశారు. వివిధ క్రీడలలో గెలుపొందిన 90 మంది విజేతలకు రూ 30 వేలు విలువ కలిగిన బహుమతులిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆ పాఠశాల పూర్వ విద్యార్థి ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల శివప్రసాద్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోసూరి సుబ్బారావు, కోసూరి నాగేశ్వరరావు, నలబోతు వెంకటరావు, బోట్ల బూదెయ్య, డాక్టర్ ఎం.రాధాకష్ణమూర్తి , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్ర సిబ్బందికి నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతు సేవా కేంద్రం సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండి యాజమాన్య చర్యలపై రైతులకు వివరించాలని రైతుల అనుమానాలను నివత్తి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ.మురళి అన్నారు. గురువారం నరసరావుపేట పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నరసరావుపేట సబ్ డివిజన్ పరిధిలోని రైతు సేవా కేంద్ర సిబ్బందికి నైపుణ్య పెంపుదలపైన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మురళి మాట్లాడుతూ జిల్లా వనరుల కేంద్రం వారు ఆర్‌కెవివై కింద ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని వినియోగించుకొని వివిధ ప్రాంతలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను తమ పరిధిలోని రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఇ-పంట, ఇకెవైసి త్వరితగతిన లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. డాట్ సెంటర్ కో-ఆర్డినేటర్ వెంకటరాములు మాట్లాడుతూ పంటలోని వివిధ వారి వంగడాల గురించి వివరించి ఆరంభం నుండి ప్రధాన పంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వ్యవసాయ సిబ్బంది మాట్లాడుతూ వ్యవసాయంలో నూతన సాంకేతికతను వినియోగించుకుని సాగు చేపట్టి వ్యవసాయాన్ని లాభ సాటి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు పి.ప్రవీణ్, డిడిఏ ఎం. శివకుమారి, ఏడిఏ పి.మస్తానమ్మ, నరసరావుపేట, యడ్లపాడు, నాదెండ్ల, రొంపిచర్ల మండల వ్యవసాయ శాఖాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహార మాసోత్సవం

ప్రజాశక్తి - వినుకొండ

పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా మండలంలోని తిమ్మాయపాలెం సచివాలయ పరిధిలో ఐసిడిఎస్ సిడిపిఓ అనురాధ ఆధ్వర్యంలో మాసోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాలలో ఉండే పోషకాల గురించి సూపర్‌వైజర్ జి.శేషకుమారి వివరించారు. రెండు సంవత్సరాల పూర్తయ్యేంతవరకు పిల్లలకు తల్లిపాలతో పాటు మంచి పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం పిల్లలకి అక్షరాభ్యాసం చేపించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, ఎంఎస్‌కె, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు ప్రమీల, శ్రీదేవి, సుజాత పాల్గొన్నారు.



విజ్ఞాన కేంద్రాల ద్వారా బహుముఖ కార్యక్రమాలు

కుట్టుశిక్షణ ముగింపు సభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - పెదనందిపాడు

విజ్ఞాన కేంద్రం ప్రజలకు ఉపయోగపడే వివిధ కార్యక్రమాలు చేస్తూ ముందుకు కొనసాగుతుండటం సంతోషంగా ఉందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో, ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) వారి సహకారంతో గత మూడు నెలలుగా జరుగుతున్న మహిళలకు కుట్టు శిక్షణ రెండో బ్యాచ్ ముగింపు సభ గురువారం విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. లక్ష్మణరావు మాట్లాడుతు పాలపర్రు కు చెందిన తేళ్ల నారాయణ అనేక రైతాంగ, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు పోరాడిన ప్రజా నాయకులని తెలిపారు. జిల్లాలో వివిధ విజ్ఞాన కేంద్రాల ద్వారా బహుముఖ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు తమ స్వయం శక్తితో జీవితంలో ఎదగడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలన్నారు. భవిష్యత్తులో విజ్ఞాన కేంద్రం మరిన్ని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. నాట్స్ డైరెక్టర్ మాదాల రాజేంద్ర మాట్లాడుతూ నాట్స్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నాట్స్ పూర్వ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి ప్రత్యేక శ్రద్ధతో ఈ ప్రాంతంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిధి మేరకు సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ముద్దన రాఘవయ్య మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం నిర్వహించే కార్యక్రమాలకు తమ వంతు చేయూత ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ ఆర్థికంగా



కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు

వెనకబడిన, బలహీన వర్గాలకు చెందిన ఆరుగురు మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మిషన్లు అందించిన దాతలు దాసరి శేషగిరిరావు, జంపని రామారావు ల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాట్స్ డైరెక్టర్ మాదాల రాజేంద్ర, పెదనందిపాడు ఎంఈఓ 1 ముద్దన శ్రీనివాసరావు లను ఎమ్మెల్సీ లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ నర్రా బాలకష్ణ, ముద్దన రాఘవయ్య, నూతి సుబ్బారావు లు శాలువా, బొకేలు ఇచ్చి సన్మానించారు. కుట్టు శిక్షణ టీచర్ కె లక్ష్మి ని విద్యార్థులు శాలువా పూల దండ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం కో కన్వీనర్ కొత్త వెంకటశివరావు, సభ్యులు చుక్కా యానాదులు, పి భువనేశ్వరి,మర్రి లక్ష్మి, విశ్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు గారపాటి రమేష్, సాంబశివరావు, రైతు సంఘం నాయకులు పోపూరి సుధీర్, నల్లమోతు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు ఎస్ఆర్ఎం విద్యార్థి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్



ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బీఏ చదువుతున్న విద్యార్థి వి. హిమతేజ సౌత్ ఆసియన్ జూనియర్ ఆథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ -2024 పోటీలకు ఎంపికయ్యాడు. చెన్నై జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో సెప్టెంబరు 12 నుంచి ఈ పోటీలు జరుగుతున్నాయి. భారత్ తరపున ఎంపికైన రన్నర్స్ లో హిమతేజ ఒకరు కావడం విశేషం. సుమారు పదికి పైగా దేశాల క్రీడాకారులు పాల్గొం టున్న పోటీలకు హిమతేజ ఎంపిక కావడం హర్షణీయమని యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ ధీరజ్ పేర్కొన్నారు.



త్వరలో క్రికెట్ స్టేడియం పూర్తి : ఎంపి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

అతి త్వరలో రాజధాని ప్రాంతమైన మంగళగిరిలో క్రికెట్ స్టేడియం పూర్తి చేసి ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడేందుకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. గురువారం మంగళగిరిలో నిర్వహించిన ఎపి క్రికెట్ అకాడమి సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో రోడ్లు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వైజాగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియానికి కూడా అభివృద్ధి చేస్తామన్నారు. మంగళగిరిలో క్రికెట్‌స్టేడియంతోపాటు స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో ఏసీఏ ఉపాధ్యక్షుడు వెంకట ప్రశాంత్, ఏసీఏ కార్యదర్శి సానా సతీష్, జాయింట్ సెక్రటరీ విష్ణుకుమార్ రాజు, కోశాధికారి దండ మూడి శ్రీనివాస్, కౌన్సిలర్ గౌరు విష్ణుతేజ్ పాల్గొన్నారు.



పాఠశాలలో పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి - చేబ్రోలు

డెట్టాల్ బనేగా స్వచ్ఛ ఇండియా ప్రోగ్రాంను 'సార్డ్స్ గ్రామాలయ ' ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాకోడూరులో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ఏడుకొండలు మాట్లాడుతు విద్యార్థులు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్వచ్ఛ పకోడా కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సార్డ్స్ గ్రామాలయ ' ఆర్గానిజేషన్ ఆధ్వర్యంలో డెట్టాల్ లిక్విడ్, సోప్ బ్యాంక్ లను పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మల, మూత్ర విసర్జన తర్వాత మరియు భోజనానికి ముందు విద్యార్థులు చేతులు శుభ్ర పరుచుకునే ఉపయోగార్ధం వీటిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీని వలన విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత మరియు ప్రాముఖ్యత తెలుసుకోవడంతో పాటు అవగాహన పొందుతారని అన్నారు. విద్యార్థులు పుట్టినరోజులను నూతన విధానంలో నిర్వహించు కోవాలని చాక్లెట్లు బదులుగా సోపులు, సోప్ బ్యాంకుకు, అందజేయాలని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉండే అవకాశాలను మనమే పెంపొందిం చుకోవాలన్నారు. కార్యక్రమంలో జి నళిని డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ ఎన్ రాజ్ కుమార్ ఎన్జీవో , పాఠశాల ఉపాధ్యాయులు డి .వి శ్రీనివాస్, ఎన్ జి సి స్వచ్ఛభారత్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

రాయలసీమ విశ్వవిద్యాలయ ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ ఎన్.టి.కె నాయక్

ప్రజాశక్తి - ఏఎన్‌యు



ప్రభుత్వ, ఇతర రంగాలలో ఎకనామిక్స్ విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని కర్నూలు లోని రాయలసీమ విశ్వవిద్యాలయ ఇన్చార్జి ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్. టి. కే నాయక్ అన్నారు. గురువారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ విభాగంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అకడమిక్ కోర్సులతో పాటు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించుటం ద్వారా అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని చెప్పారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా సిలబస్ నిర్వహణ ఉండాలని, విద్యార్థులు ఆటలు, వ్యాయమాలు ఇతర కార్యక్రమాలలో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. భారతదేశంలో ఆర్థికవేత్తలకు ప్రభుత్వ రంగం గణనీయమైన సంఖ్యలో ఉద్యోగ అవకాశాలను వెల్లడించారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ, వాణిజ్య మంత్రిత్వ శాఖ, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థికవేత్తలను నియమించే కొన్ని ప్రముఖ ప్రభుత్వ సంస్థలలో అవకాశాలు లభ్యమవుతాయి అని చెప్పారు. కార్పొరేట్ రంగంలో మార్కెట్ పరిశోధన, ఆర్థిక విశ్లేషణ, వ్యాపార అభివృద్ధి వంటి వివిధ పాత్రలలో ఆర్థికవేత్తలను కూడా నియమించుకుంటుందని భారతదేశంలో ఆర్థికవేత్తలను నియమించే కొన్ని ప్రముఖ కంపెనీలలో ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, స్టాండర్డ్ చార్టర్డ్ మరియు యాక్సెంచర్ ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో ఎకనామిక్స్ విభాగాధిపతి ఆచార్య కడిమి మధుబాబు, వర్సిటీ సోషల్ సైన్స్ ఫ్యాకల్టీ డీన్ ఆచార్య ఎం .త్రిమూర్తి రావు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ భారతి, సీనియర్ ఆధ్యాపకులు ఆచార్య సి. ఎస్ ఎన్ రాజు, అధ్యాపకులు డాక్టర్ బాలకష్ణ, డాక్టర్ కిషోర్‌బాబు, డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ నంబూరు బాబు, డాక్టర్ పి. శ్యామ్సన్, బోధనేతర సిబ్బంది నంబూరు సాంబయ్య, విద్యార్థులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న 'పోషణ్ మా' మసోత్సవాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక 39 వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మా కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా గురువారం గర్భిణులు, బాలింతలకు తెనాలి సెక్టార్-1 సూపర్వైజర్ సౌజన్య శ్రీ రక్తహీనతపై అవగాహన కల్పించారు. 7 నెలలు నుంచి 3 ఏళ్ల వయసున్న చిన్నారులకు బాలామృతం పట్టించాలన్నారు. అత్యధిక పోషకాలు కల్గిన ఆకుకూరలను సాధారణ ఆహారంతో తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గుంటూరు చైల్డ్ హెల్ప్ లైన్ మెంబర్ వి లక్ష్మణ్ మాట్లాడుతూ బాల్యవివాహాలు, లైంగిక వేధింపులకు గురైన ఆడపిల్లలు టోల్ ఫ్రీ నెంబర్ 1097కు ఫిర్యాదు చేయాలన్నారు. ఆడపిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో మంచి గుర్తింపు పొందాలన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీసు సౌదామణి, జి నాగమల్లేశ్వరి, పూజ అంగన్వాడీ కార్యకర్త టీ ఎలిజిబెత్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు కెఎల్‌పి స్కూల్ రూ.1.84 లక్షల విరాళం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పాఠశాల వరద బాధితులకు రూ.1,84,500లు విరాళం అందజేసింది. విరాళం మొత్తాన్ని డిడి రూపంలో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడికి అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను చంద్రబాబునాయుడు అభినందించారు. విద్యార్థుల సేవాభావాన్ని పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ జి.రత్తయ్య అభినందించారు.



సిఎం చంద్రబాబునాయుడుకి విరాళం అందచేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

బిఎస్ఎఫ్ బ్రేవ్ హార్ట్స్ గ్రూప్ వితరణ

ప్రజాశక్తి - తుళ్లూరు

విజయవాడ వరద బాధితులకు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌లో విధులు నిర్వర్తిస్తున్న రాష్ట్రానికి చెందిన సైనికులు కొందరు అండగా నిలిచారు. తెలుగు బిఎస్ఎఫ్ బ్రేవ్ హార్ట్స్ గ్రూప్ సభ్యులుగా ఉన్న కొంతమంది జవాన్లు విజయవాడలోని సింగ్‌నగర్ రాజీవ్ నగర్, వాంబే కాలనీ, కండ్రిక తదితర ప్రాంతాల్లో బియ్యం, పప్పు, నూనె, కూరగాయలు, పులిహొర,తాగునీరు, కొవ్వొత్తులు దుప్పట్లు పంపిణీ చేశారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం నేలపాడు గ్రామానికి చెందిన సైనికుడు, మాజీ ఎ ఎస్ ఐ కనతరపు చంద్ర కుమార్, తోటి జవాన్లు బాజీ,కిషోర్ తదితరులు పోలీసుల సహకారంతో సహాయ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 2 వేల మంది ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన బి ఎస్ ఎఫ్ జవాన్లు తెలుగు బి ఎస్ ఎఫ్ బ్రేవ్ హార్ట్స్ గ్రూప్ లో ఉన్నారని, బోర్డర్ లో విధుల్లో ఉన్నందున అందరూ సహాయక చర్యల్లో పాల్గొనలేక పోయారని,ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కష్టం వస్తే ఎప్పుడైనా తాము ముందుంటామని జవాన్లు చెప్పారు.

బాధితులకు అక్షయ ఫౌండేషన్ వితరణ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు ప్రభుత్వ పిలుపుతో విజయవాడ, గుంటూరు వరద బాధితుల కొరకు పది వేల నిత్యావసర కిట్స్‌ని సిద్ధం చేశారు. ఈ మేరకు వివరాలను అక్షయపాత్ర మంగళగిరి క్లస్టర్ మరియు హరే కృష్ణ మూవ్మెంట్ గోకుల క్షేత్రం రీజినల్ ప్రెసిడెంట్ వంశీధర దాస గురువారం వెల్లడించారు. ఒక కిట్ విలువ రూ.1500లు ఉంటుందని చెప్పారు. ఇరువై రోజులు సరిపడా నిత్యాఅవసరమైన సరుకులు, అదనంగా పోషక విలువలతో కూడిన కుకీస్ పొందుపరిచినట్లు తెలిపారు. ఈ కిట్ల మొత్తం ఖరీదు ఒక కోటి యాబై లక్షలు అని, వీటిని అక్షయపాత్ర మంగళగిరి సభ్యులు ప్రభుత్వ సహకారంతో వరదలకు గురైన ప్రాంతాలకు వెళ్లి పంపిణి చేయడం జరుగుతుందన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

ప్రజాశక్తి - మంగళగిరి

ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జీవనోపాధి కోల్పోయిన వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి పట్టణంలో విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, వై వెంకటేశ్వరరావు, కే కాశయ్య, ఏ ప్రభాకర్, జాలాది జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరు ఎస్ఐగా రెహమాన్

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు పట్టణానికి చెందిన గుంటూరు స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ షేక్ హబీ బుర్ రహిమాన్‌కు ఎస్ఐగా పదోన్నతి లభించింది . హబీబుర్ రెహమాన్ 1984లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా చేరారు. విశాఖ జిల్లా అనకాపల్లి, గుంటూరు జిల్లా తెనాలి, చెరుకుపల్లి, చేబ్రోలు పోలీస్ స్టేషన్లో ఆయన కానిస్టేబుల్‌గా పనిచేశారు. గతంలో ఏఎస్ఐగా పొన్నూరు రూరల్, తెనాలి పోలీస్ స్టేషన్లో బాధ్యతలు నిర్వర్తించారు. ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ రహమాన్‌కు ఎస్ఐగా పదోన్నతి లభించడం పట్ల పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ కేసన .రవికిరణ్, పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.



విద్యార్థులను అభినందిస్తున్న సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

ఆర్‌విఆర్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి పురస్కారాలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రస్తుత పోటీ ప్రపంచంలో తమ కళాశాల విద్యార్థుల ప్రతిభకు అంతర్జాతీయ స్థాయిలో పురస్కారాలు లభించటం కళాశాలకు గర్వకారణం అని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. ఈనెల 7, 8 తేదీల్లో రెండ్రోజులపాటు ట్యునీషియా దేశంలోని ట్యూనిషీయి సైన్స్ సిటీలో ఐఈఈఈ ఆధ్వర్యంలో యూత్ ఎండివోర్స్ ఫర్ సోషల్ ఇన్నోవేషన్ యూసింగ్ సస్టైనబుల్ టెక్నాలజీ పేరుతో నిర్వహించిన ఇంటర్నేషనల్ టాలెంట్ షోలో ఆర్‌విఆర్ ఐఒటి విభాగంలో చివరి సంవత్సరం చదువుతున్న జి.భరణి, విష్ణు, బత్తుల త్రినాధ్, బోయపాటి శ్రీనివాసులు, ఎ.వినూత్న జట్టు రూపొందించిన 'కృత్రిమ అవయవ ఆవిష్కరణ' ప్రదర్శన అంతర్జాతీయ స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచి, హానరబుల్ మెన్షన్ టైటిల్ అవార్డు దక్కించుకొందన్నారు. అలాగే మెకానికల్ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న కె.హర్షతేజ, కె.గోపి వాసవి, యన్.హరీష్ చౌదరి, కె.రాజా అభిజిత్ బృందం రూపొందించిన 'చిల్లీ డిపిడికిల్' అనే నూతన యంత్ర ఆవిష్కరణ అంతర్జాతీయ స్థాయిలో గ్రాండ్ ఫినాలేలో చేరి ప్రశంసా పురస్కారాలు దక్కించుకున్నారన్నారు. ఈ సందర్భంగా గురువారం కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల సిబ్బంది అవార్డులు సాధించిన విద్యార్థులను అభినందించి, జట్టుకు రూ.10వేలు చొప్పున నగదు పురస్కారం అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ డివివి కృష్ణప్రసాద్, ఐఒటి విభాగాధిపతి డాక్టర్ ఎన్.నాగమల్లేశ్వరరావు, డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎంవిపి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో సెయింట్ ఆన్స్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని సెయింట్ ఆన్స్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని చిట్లా.దాలిని అథ్లెటిక్స్‌లో రాణిస్తుందని ప్రిన్సిపాల్ రెవ.సిస్టర్. విమలమేరీ అన్నారు. పేద కుటుంబంలో పుట్టి, పట్టుదలతో సాధన చేస్తూ, ఇటీవల రాష్ట్ర స్థాయి మారథాన్ రెడ్‌రిబ్బన్‌లో ద్వితీయ బహుమతి సాధించిందన్నారు. అలాగే ఇల్లా అథ్లెటిక్స్ మీట్‌లో వంద మీటర్ల హర్డిల్స్‌లో మొదటి బహుమతి, 200 మీటర్ల రన్నింగ్‌లో ద్వితీయ బహుమతి సాధించిందని చెప్పారు. రాబోయే కాలంలో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కోచ్ శివాజి, ప్రిన్సిపాల్ విమలమేరి, కరస్పాండెంట్ రెవ.సిస్టర్ అమలాజోస్ఫిణ్, సిస్టర్ జాన్సీ, పిఇటి అప్పారావు దాలినిని అభినందించారు.


విద్యార్థినిఅభినందిస్తున్న ప్రిన్సిపాల్

టాంజానియా యూనివర్సిటీతో ఎఎన్‌యు ఎంఒయు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

టాంజానియా దేశం లోని డొడొమ యూనివర్సిటీతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని విదేశీ విద్యార్థుల విభాగం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నారు. గురువారం టాంజానియా యూనివర్సిటీ ప్రతినిధి ప్రొఫెసర్ లుఘానో జెరెమీ కుసిలుక, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. గంగాధర రావులు ఎంఓ యూ పత్రాలను మార్చుకున్నారు. ఇన్చార్జి రెక్టార్ ఆచార్య కే. రత్న షీలామణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంల సమక్షంలో ఎంఓయు జరిగింది. ఈ సందర్భంగా విదేశీ విద్యార్థుల విభాగం ఇన్చార్జి డైరెక్టర్ ఆచార్య పి. పద్మావతి మాట్లాడుతూ ఈ ఎంఓయు ద్వారా రెండు యూనివర్సిటీలు పరస్పరం శిక్షణ, కన్సల్టెన్సీ, ఇన్నోవేషన్, టీచింగ్ అండ్ రీసెర్చ్ పరస్పర మార్పిడి, అకడమిక్ కార్యక్రమాల అభివృద్ధి కి కోర్సుల రూపకల్పన, సంయుక్తంగా సైంటిఫిక్ టెక్నాలజీ పరిశోధనా ప్రాజెక్టుల అభివృద్ధి లతోపాటు రెండు యూనివర్సిటీలకి దోహదపడే విధంగా పలు అంశాలను ఈ ఎంవోయూ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. టాంజానియా యూనివర్సిటీ ప్రతినిధి కూసిలుకా మాట్లాడుతూ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతిష్టాత్మక ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందని, రెండు విశ్వవిద్యాలయాల అభివృద్ధిలో ఈ ఎం ఓ యు కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఇటువంటి ఎంఓయూ లు బలోపేతమై బోధన పరిశోధన శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు దోహదపడతాయని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మ్యాథమెటిక్స్ సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య బి.సత్యనారాయణ ఉన్నారు.


ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న యూనివర్సిటీల ప్రతినిధులు

కమ్యూనిస్టు దిగ్గజం ఏచూరికి అరుణాంజలి

ప్రజాశక్తి-తాడేపల్లి

వామపక్ష ఉద్యమానికి దిక్సూచి, అలుపెరగని పోరాట యోధుడు సీతారం ఏచూరి అని సిపిఎం, సిపిఐ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం అఖిల భారత కార్యదర్శి ఏచూరి మరణవార్త తెలిసిన వెంటనే తాడేపల్లి పార్టీ కార్యాలయంపై ఉన్న జెండా అవతనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో వక్తలు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుంచే తన ప్రతిభను కనబరుస్తూ అంచలంచెలుగా జాతీయ స్థాయి నాయకునిగా గుర్తింపు పొందారని తెలిపారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా వామపక్ష లౌకికశక్తులను కూడగట్టడంలో ఆయన పాత్ర అమోఘమని శ్లాఘించారు. రాజ్యసభ సభ్యునిగా ప్రజాసమస్యలపై పేదల వాణిని పార్లమెంట్‌లో వినిపించారని చెప్పారు. ప్రధాని మన్మోహన్, ఇతర మంత్రుల ఏచూరి ప్రసంగాన్ని శ్రద్ధగా ఆలకించి సమాధానాలు చెప్పేవారని గుర్తుచేశారు. 2021లో తాడేపల్లిలో జరిగిన సిపిఎం రాష్ట్ర మహాసభలు, మొన్న ఏప్రిల్‌లో జరిగిన సాధారణ ఎన్నికల్లో తాడేపల్లి వచ్చిన ఆయన చేసి ప్రసంగాలను మననం చేసుకున్నారు. సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి తీరనిలోటని చెప్పారు. సీతారాం స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతిన బూనారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, గాదె సుబ్బారెడ్డి, డి.విజయబాబు, వై.బర్నబస్, కె.మేరి, కె.బాబూరావు, ఆర్‌వి రాఘవయ్య, ఎస్.బెనర్జీ, ఎల్.సత్యం, బి.రామారావు, బి.దశరథరామిరెడ్డి, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు కె.జగన్, సిపిఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి టి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఏచూరి చిత్రపటానికి సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వేముల దుర్గారావు పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దర్శనపు సామ్యేలు ఏచూరి మృతికి ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.

ప్రజాశక్తి - మంగళగిరి : నిరంతరం ప్రజా ఉద్యమాల్లో గడిపిన సీతారాం ఏచూరి మృతి చాలా బాధాకరమని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే శివ దుర్గారావు, పి బాలకృష్ణ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య గురువారం పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి సిపిఎం పెదనందిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ముందుగా వారి చిత్రపటానికి సీనియర్ సభ్యులు జంపని రామారావు, గారపాటి రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ సీతారాం ఏచూరి భౌతిక కాయాన్ని వైద్య పరిశోధన నిమిత్తం వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి అందజేయటం స్ఫూర్తిదాయకమన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లడమే మనం వారికి ఘన నివాళి అని తెలిపారు. కార్యక్రమంలోనాయకులు గారపాటి రమేష్, కొత్త వెంకటశివరావు ముద్దన వెంకటేశ్వర్లు, చుక్కా యానాదులు, దేవరకొండ శ్రీనివాసరావు, పి భువనేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివర వరకు పనిచేసిన సీతారాం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికర్పించే నివాళులన్నారు. కార్యక్రమంలో కోటిపల్లి సత్యనారాయణ, ఉల్లంగుల శివయ్య బురదగుంట, సాంబయ్య జెట్టి రాజలక్ష్మి, షేక్ హసీనా ఎం వెంకాయమ్మ సంకూరి యేసు రత్నం తదితరులు నివాళులర్పించారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమాలకు, సిపిఎంకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ మని అప్పారావు అన్నారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహోన్నత రాజకీయ విలువలతో పనిచేసిన వ్యక్తి సీతారాం ఏచూరి అని కొనియాడారు. ఆయన మరణం రైతాంగానికి కార్మిక ఉద్యమాలకు తీరని లోటు అని ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లేందుకు పనిచేస్తామని జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో జెట్టి బాలరాజు వై స్టాలిన్ సిహెచ్ పోతురాజు శ్రీనివాసరావు వై బ్రహ్మేశ్వర రావు ఎం నరసింహారావు నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.









జిల్లాతో ఏచూరికి అనుబంధం















